## నల్లగొండ మున్సిపల్ ఇంచార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అబ్బగోని రమేష్‌గౌడ్



16లో...


# నల్లగొండ వార్త




నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 11, జనవరి 2024 | 16 పేజీలు


# నామినేటెడ్ పదవుల పందేరానికి సన్నాహాలు



- కొత్త వ్యవసాయ మార్కెట్ కమిటీలు
- ప్రస్తుత కమిటీల రద్దుకు ప్రభుత్వ నిర్ణయం
- పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత



**ప్రభాతవార్త, సూర్యాపేట :** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెజార్టీ స్థానాల్లో గెలుపొందేందుకై ఇప్పటి నుండే వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది. వరుస సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతున్నారు. ఇప్పటికే లోక్‌సభ నియోజకవర్గాలకు కాంగ్రెస్ కోఆర్డినేటర్లను నియమించింది. హైద్రాబాద్‌లో పార్టీ అగ్రనాయకత్వం సమావేశాలు నిర్వహిస్తూ లోక్‌సభ ఎన్నికల్లో ఆధిపత్యాన్ని చాటుకునేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీప్‌దాస్ మున్షీ హైద్రాబాద్‌లో టిపిసిసి అధికార ప్రతినిధులతో సమావేశమై ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో పార్టీ బలంగా ఉన్నందున మెజార్టీ లోక్‌సభ స్థానాల్లో హస్తం హవా కొనసాగేలా కృషి చేయాలన్నారు. 2వ పేజీలో...

## బియ్యం ధరలకు బెంబేలెత్తుతున్న సామాన్యులు

తగ్గిన సన్న రకాల వడ్ల దిగుబడి

- నేరుగా మిల్లర్లు కొనుగోలు చేస్తున్న వైనం
- బిపిటి కొత్తవి క్వింటాలుకు రూ.4,500లు
- బిపిటి పాతవి క్వింటాలుకు రూ.5,200లు
- జై శ్రీరాం క్వింటాలుకు పాతవి రూ.7600లు
- జై శ్రీరాం కొత్తవి క్వింటాలుకు రూ.6,400లు
- హెచ్‌ఎంటి పాతవి క్వింటాలుకు రూ.7 వేలు



**నల్లగొండ జనవరి 8, ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్‌లో బియ్యం ధరలకు రెక్కలు రావడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. సన్న రకం బియ్యం కొనాలంటే మధ్య తరగతి కుటుంబీకులకు ఇబ్బందికరంగా ఉంది. అటు పాతవి, ఇటు కొత్త బియ్యం సన్న రకం ధరలు ఊహించనరీతిలో పెరగడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వానాకాలం సీజన్‌లో అకాల వర్షాలు, తెగుళ్ల కారణంగా సన్న రకం వడ్ల దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. ఈ సంవత్సరం బియ్యం ధరలు పెరుగడానికి ప్రధాన కారణం ధాన్యం దిగుబడి తగ్గిపోవడమేనని తెలుస్తుంది.

2లో..

## వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ పదవిపై నెగ్గిన అవిశ్వాసం

- అవిశ్వాస సమావేశానికి ప్రస్తుత చైర్మన్ బిక్షం గైర్హాజరు
- అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తిన 11 మంది డైరక్టర్లు
- బిఆర్ఎస్ నుండి చేజారిని చైర్మన్ పీఠం
- నేడు పిఏసిఎస్ కొత్త చైర్మన్ ఎన్నిక



**చిట్యాల రూరల్, జనవరి 10, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని వెలిమినేడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ రుద్రారపు భిక్షంపై ఆ సంఘం డైరక్టర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాణం 11 మంది సభ్యులతో నెగ్గింది. దీంతో వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ పీఠం బిఆర్ఎస్ నుండి చేజారింది. పిఏసిఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం విధులను సక్రమంగా నిర్వర్తించకుండా పాలకవర్గానికి తెలియకుండా స్వంతంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపిస్తూ డిసెంబర్ 15న ఏడుగురు డైరక్టర్లు చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణానికి అనుమతించాలని కోరుతూ డిసివోకి పిర్యాదు చేశారు.

2లో..

## కొత్త వ్యవసాయ మార్కెట్ కమిటీలు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతిపక్ష పార్టీల తప్పుడు ప్రచారాలను, గత పాలకుల అవినీతి, అక్రమాలను ప్రజలకు క్షేత్ర స్థాయిలో వివరించి చైతన్యపరచి పార్టీని గెలిపించాలని దీప్‌దాస్ మున్షీ ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం వ్యూహాత్మకంగా ముందుకెళ్తుంది. ఈ నేపథ్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలను రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కొత్త కమిటీలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. దీంతో వ్యవసాయ మార్కెట్ కమిటీలు రద్దై కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తే ఎంతో మంది కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులు దక్కనున్నాయి. ఈ పదవులను కట్టబెడితే జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేస్తారని పార్టీ నాయకత్వం భావిస్తుంది. ఎన్నికల్లో పార్టీకి ప్రయోజనం కూడా కలగనుంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లుగా ఎంతో మందికి పదవులు దక్కుతాయి. పదవులు పొందిన కాంగ్రెస్ నాయకులు మరింత ఉత్సాహంతో ఎన్నికల్లో పనిచేస్తే మెజార్టీ స్థానాలు సాధించవచ్చని పార్టీ నాయకత్వం భావిస్తుంది. ఈ పదవులను మాత్రం వారం, పది రోజుల్లో ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కొత్త కమిటీల ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా పోటీ చేసి పలువురు కాంగ్రెస్ నాయకులు ఓటమిపాలయ్యారు. మరి కొందరు మొదటి నుండి పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు. పార్టీని మారకుండా క్రియాశీలకంగా పనిచేస్తూ తమకు మంచి రోజులు రాకపోతాయా అని భావిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ క్రమంలో సదరు నాయకులకు వ్యవసాయ మార్కెట్ కమిటీల పదవుల్లో ప్రాధాన్యత కల్పించేందుకు పార్టీ నాయకత్వం చర్యలు తీసుకుంటుంది. నియోజకవర్గానికొక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నందున నామినేటెడ్ పదవులను ఆశించే వారికి ప్రయోజనం కలగనుంది. ఈ మేరకు పార్టీ అధిష్టానం పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారి వివరాలను సేకరిస్తుంది. సాధ్యమైనంత తొందరలో పదవులను కట్టబెట్టి లోక్‌సభ ఎన్నికల రంగంలోకి దింపేందుకు సిద్ధమవుతుంది. ఆరు గ్యారెంటీల అమలుకు క్షేత్ర స్థాయిలో పథకాలు అర్హులందరికీ అందించేందుకు ఇందిరమ్మ కమిటీలను నియమించనున్నారు. ఈ కమిటీల్లో కూడా పార్టీ శ్రేణులకు ప్రాధాన్యత కలగనుంది. లోక్‌సభ ఎన్నికల అనంతరం మరికొన్ని నామినేటెడ్ పదవులను పార్టీ కోసం పనిచేసే వారికి కట్టబెట్టేందుకు రాష్ట్ర పార్టీ నాయకత్వం యోచిస్తుంది. అదే విధంగా ప్రతి నియోజకవర్గానికి రూ.10 కోట్లు అభివృద్ధి నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. సదరు నిధులు కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులకు కేటాయించి సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అభివృద్ధి నిధుల కేటాయింపు కూడా పార్టీకి ప్రయోజనం కలిగించనుంది. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు షెడ్యూల్‌ను కూడా ప్రకటించారు. దీంతో గ్రామాల్లో ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. పార్టీ శ్రేణులు దగ్గరుండి ఓటర్లను నమోదు చేయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలో నామినేటెడ్ పదవుల భర్తీ పార్టీకి ప్రయోజనం కలిగించనుంది. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన అందించే విషయమై అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ మెరుగైన పాలన అందించడంపై ఫోకస్ పెట్టింది.

## దరఖాస్తులను వేగంగా కంప్యూటరీకరించాలి

### మండల ప్రత్యేకాధికారి టి.విజయేందర్‌రెడ్డి





కట్టంగూర్, జనవరి 10, ప్రభాతవార్త : ప్రజాపాలన సందర్భంగా స్వీకరించిన దరఖాస్తులను వేగంగా కంప్యూటరీకరించాలని ప్రజాపాలన కట్టంగూర్ మండల ప్రత్యేక అధికారి టి.విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియను స్థానిక ఎంపిడిఓ పోరెండ్ల సునీతతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగిన సూచనలు, సలహాలిచ్చారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ దరఖాస్తులను ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా డాటా ఎంట్రీ చేయాలన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల డిజిటల్ డేటా ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయడం 12వ తేదీ వరకే పూర్తి చేయుటకు ఏర్పాట్లు చేయాలని మండల అధికారులను కోరారు. అలాగే త్వరితగతిన ఆన్లైన్ ఎంట్రీ పూర్తి చేయుటకు ప్రత్యేక అధికారి విజయేందర్‌రెడ్డి కంప్యూటర్ ఆపరేటర్లకు దిశా నిర్దేశం చేశారు. కాగా డిజిటల్ డేటాగా మారితే దరఖాస్తుల పరిశీలన, వెరిఫికేషన్, లబ్ధిదారుల ఎంపిక సులభతరం కానుంది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, సీనియర్ అసిస్టెంట్ మంజుల, ఎపిఓ కడియం రాంమోహన్, పంచాయతీ కార్యదర్శులు వడ్లకొండ అశోక్, ఈపూరి రవీందర్, యామిని, భవాణీ, జనార్ధన్‌రెడ్డిలతోపాటు వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ పదవిపై నెగ్గిన అవిశ్వాసం



మొదటి పేజీ తరువాయి

దీంతో డిసెంబర్ 19న ఆయన ఆ సంఘం డైరక్టర్లకు నోటీసులు అందజేసిన విషయం విధితమే. కాగా బుధవారం పిఏసిఎస్ కార్యాలయంలో సహకార సంఘాల క్లస్టర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు విజయ్ కుమార్, షణ్ముఖ చారి సమక్షంలో డిసిఓ అవిశ్వాసంపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఓటింగ్ నిర్వహించారు. అవిశ్వాస తీర్మాన సమావేశం ప్రారంభమయ్యే సమయానికి ఈ సంఘంలోని మొత్తం 13 మంది డైరక్టర్లకు గాను అవిశ్వాసం ఎదుర్కొంటున్న ప్రస్తుత చైర్మన్‌రుద్రారపు బిక్షం గైర్హాజరు కాగా, మరో డైరక్టర్ కోనేటి లింగయ్య గత కొంతకాలం క్రితంమృతి చెందారు. దీంతో మిగిలిన 11 మందిలో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, డైరక్టర్లు పిశాటి భీష్మారెడ్డి, ఏనుగు రఘుమారెడ్డి, గడ్డం సత్తిరెడ్డి, టేకులకవిత, మేడిఅచ్చమ్మ, మామిడి శ్రీరాములు, ఏదుళ్ళ అజిత్‌రెడ్డి, మురాలగోపయ్య, గంగాపురం భాస్కర్, బోయపల్లి స్వామి సమావేశానికి హాజరయ్యారు. హాజరైన మొత్తం 11 మంది సభ్యులు ఏకపక్షంగా అవిశ్వాసానికి మద్దతు తెలుపుతూ తీర్మాణించి



చేతులెత్తడంతో అవిశ్వాసం నెగ్గిందని డిసిఓ ప్రకటించారు. దీంతో ప్రస్తుత చైర్మన్ రుద్రారపు బిక్షం తన పదవి కోల్పోయినట్లు పేర్కొన్నారు. కొత్త చైర్మన్ ఎన్నికకు గురువారం ఉదయం 11 గంటలకు వెలిమినేడులోని పిఏసిఎస్ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించనున్నట్లు డిసిఓ తెలిపారు. అవిశ్వాస తీర్మాణం సమావేశం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నల్లగొండ డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి సిఐ సతీష్, ఎస్ఐ రవిలు పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసి జాగ్రత్తలు తీసుకున్నారు. ఈబందోబస్తు మొత్తం ఇద్దరు డిఎస్‌పిలు, ముగ్గురు సిఐలు, నలుగురు ఎస్ఐలు, యాభై మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాభిమానంతోనే నాయకులకు గుర్తింపు

నార్కట్‌పల్లి, జనవరి 10 ప్రభాతవార్త



పార్టీలు, పదవులు కాదు తోటి ప్రజలకు మనం అందించే సేవలే నిజమైన ఆస్తులని, వాటితోనే రాజకీయ భవిష్యత్తు ముడిపడి ఉంటుందని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పుట్టినరోజు వేడుకలలో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఉషయ్య తన రాజకీయ ప్రస్థాన ం మొదలు ఇప్పటివరకు పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పని చేశారని, ఆపదలో ఉన్నవారికి అధికారం ఉన్నా లేకున్నా తన వంతు సాహాయ సహకారాలను అందిస్తూ కోమటిరెడ్డి సోదరుల ప్రోత్సాహంతో అందరికి అందుబాటులో ఉన్న నాయకునిగా ప్రజల్లో ఒకరిగా మెలిగారని, ఇటీవలి జరిగిన ఎన్నికల్లో కూడా కీలక పాత్ర పోషించి మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ రావడానికి పూర్తి కృషి చేశారని కొనియాడారు. మన పనులతోనే ప్రజల్లో మన్ననలు పొందుతామని ఇందుకు ఉషయ్య చక్కని ఉదాహరణ అని అన్నారు. కార్యక్రమంలో యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు నేతగాని కృష్ణ, నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, సమ్మద్, ఐతరాజు యాదయ్య, సట్టు సత్తయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుళ్ళ శివ, శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, వంశీ, ఎన్ఎస్‌యుఐ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## బియ్యం ధరలకు బెంబేలెత్తుతున్న సామాన్యులు

మొదటి పేజీ తరువాయి

సన్న రకం వరి ధాన్యం దిగుబడి తగ్గిపోవడంతో క్వింటాలు వడ్ల ధర రూ. 2500 ల వరకు పలుకుతుంది. దీనితో రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సన్న రకాల వడ్లను అమ్మడం లేదు. సన్న రకాలైన జై శ్రీరాం, హెచ్‌ఎంటీ, బిపిటి వంటి సన్న రకం ధాన్యం దిగుబడి తగ్గడంతో మిల్లర్లు, బియ్యం వ్యాపారులు అధిక ధరలు పెట్టి రైతుల నుండి నేరుగా కొనుగోలు చేస్తున్నారు. కొంత మంది మిల్లర్లు, బియ్యం వ్యాపారులు సన్నాలను బియ్యం చేసి ప్రజలకు విక్రయిస్తున్నారు. సన్న రకం ధాన్యం దిగుబడి తగ్గడంతో వ్యాపారులు కొత్త బియ్యం, పాత బియ్యం రేట్లు అధిక మొత్తంలో పెంచారని ప్రజలు అంటున్నారు. బీపీటి 5204 కొత్త బియ్యం ప్రస్తుతం మార్కెట్‌లో నాణ్యతను బట్టి క్వింటాలుకు రూ. 4 వేల నుండి 4,500 ల వరకు అమ్ముతున్నారు. పాత బిపిటి బియ్యం సైతం నాణ్యతను బట్టి క్వింటాలుకు రూ. 5200 ల నుండి రూ. 5600 ల వరకు విక్రయిస్తున్నారు. తెలంగాణ సోనా మసూరి, ఆర్‌ఎన్‌ఆర్ రకం సన్న బియ్యం క్వింటాలుకు రూ.5 వేల వరకు విక్రయిస్తున్నారు. అలాగే సన్న బియ్యంలో ఉత్తమమైనవిగా చెప్పుకునే జై శ్రీరాం బియ్యం పాతవి నాణ్యతను బట్టి క్వింటాలుకు రూ. 7 వేల నుండి రూ. 7,600 ల వరకు మార్కెట్‌లో దొరుకుతున్నాయి. అలాగే జై శ్రీరాం కొత్తవి క్వింటాలుకు రూ. 6 వేల నుండి రూ. 6,400 ల వరకు అమ్ముతున్నారు. అలాగే హెచ్‌ఎంటి రకం బియ్యం పాతవి క్వింటాలుకు రూ. 6200 లు, పాతవి క్వింటాలుకు రూ.7 వేల వరకు వ్యాపారులు విక్రయిస్తున్నారు.

### దొడ్డు బియ్యం తినడానికి ఆసక్తి చూపని ప్రజలు

### బియ్యం ధరలను తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు విస్తీర్ణం పెరడంతో నూటికి 80 శాతం మంది ప్రజలు సన్న బియ్యమే తింటున్నారు. చాలా మంది ప్రజలు దొడ్డు బియ్యం తినడానికి ఆసక్తి చూపడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం రేషన్ షాపులకు దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండగా కొంత మంది ప్రజలు ఆ బియ్యం అమ్ముకొమ్ముకొని మరీ సన్న బియ్యం తింటున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తుంది. అలాగే ఇటీవల ఎన్నికల ముందు కొన్ని రాజకీయ పార్టీలు తాము గెలిస్తే సన్న బియ్యం రేషను షాపుల ద్వారా అందిస్తామని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున రేషను షాపుల ద్వారా సన్న బియ్యం అందించాలని, అలాగే బియ్యం ధరలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు ఆందోళన కార్యక్రమం



**చిట్యాల, జనవరి 10, ప్రభాతవార్త:** మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ దేశవ్యాప్తంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళనలకు సిపిఎం పార్టీ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు.స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో బుధవారం జరిగిన సిపిఎం మండల కమిటిల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మతోన్మాధ విధానాలతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఈనెల 26వ తేదిన జిల్లా మండల కేంద్రాలలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియుల ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. చిట్యాల, వెలిమినేడు గ్రామాలలోని కాలుష్యం వెదజల్లే యంపిఎల్ కంపెనీకి అధనపు అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. జిట్ట సరోజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల కమిటి సభ్యులు శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ, కత్తులలింగస్వామి, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, అక్కెనపల్లి నాగయ్య, కల్లూరి కుమార స్వామి, మేడి సుగుణమ్మ, గుడిసె లక్ష్మీనారాయణ, నకిరేకంటి రాములు, మాదగోని వెంకన్న తదితరులు ఉన్నారు.

# పకడ్బందీగా డేటా ఎంట్రీ నిర్వహించాలి



**చిట్యాల, జనవరి 10, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రిని పకడ్బందీగా నిర్వహించాలని ఎలాంటి పొరపాటు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి బుధవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. అభయహస్తం గ్యారెంటీలకు కొరకు వచ్చిన దరఖాస్తులలో విధిగా ఆధార్ నెంబర్‌ను అన్‌లైన్‌లో డేటా ఎంట్రి నమోదు చేయాలన్నారు. దరఖాస్తుల వారీగా వేరు వేరు చేసి కంప్యూటరీకరణ చేస్తున్న విధానాన్ని ఆమెకు అధికారులు వివరించారు. కొన్ని దరఖాస్తులలో మొబైల్ నెంబర్‌ను నమోదు చేయలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అధికారులు స్పందించి సంబంధిత గ్రామ పంచాయతీ సెక్రటరీల ద్వారా దరఖాస్తుదారుల ఫోన్ నెంబర్లను సేకరించి నమోదు చేయాలని తెలిపారు. చిట్యాల మండలంలో 13,814, మున్సిపాలిటీలో 4671 దరఖాస్తు వచ్చినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. డాటా ఎంట్రీ పూర్తైన దరఖాస్తులను భద్ర పరచాలని తహాశీల్దార్‌కు ఆదే శించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి వెంకయ్య, తహాశీల్దార్ దశరథ, మున్సిపల్ కమీషనర్ రామ్ దుర్గారెడ్డి తదితరులు ఉన్నారు.

## తేనెపల్లి తండాలో బోరుపాయింట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

### కాల్వపల్లి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గుర్రంపోడ్, జనవరి 10, ప్రభాతవార్త:** గిరిజనుల అభ్యున్నతి కోసమే గురి వికాసం అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తేనెపల్లి తండా తేనెపల్లి గ్రామాలలో డిఆర్‌డిఏ జియాలజిస్ట్ ఈసం నాగరాజు ఆధ్వర్యంలో గిరి వికాస్ పథకం కింద గిరిజనులకు మంజూరైన 17బోర్లను ప్రారంభించి మాట్లాడారు. గిరిజనులు తమకున్న మిట్ట భూములను వర్షాధారంపైన ఆధారపడకుండా బోర్లు మంజూరుచేసి తమ భూముల్లో తరి, పండ్ల తోటల పెంపకం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ప్రభుత్వం ఉచితంగా బోరు వేయించడం జరుగుతుందని అన్నారు. అనంతరం కాల్వపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దేవరకొండ నల్లగొండ ప్రధాన దారి నుండి కాల్వపల్లికి బిటిరోడ్డు మరమత్తులు చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీపాద సుధాకర్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు తగుళ్ళ సర్వయ్య సూదిని జగదీశ్వర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్ గౌడ్, సర్పంచులు మారం కౌసల్య భాస్కర్‌రెడ్డి, చనమల్ల రజిత ప్రతాపరెడ్డి, పాడితరజిత నాగరాజు నాయక్, పాడిత్య నరసింహ నాయక్, జోహార్ నాయక్, కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, బాల్యూరు నగేష్, షేక్ సయ్యద్మియా షేక్, ఆదర్శ జి. కిరణ్ తగుళ్ళయాదయ్య, కుప్పం అమరేందర్‌రెడ్డి, వద్దిరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, వెంకన్న హేమా నాయక్ రమేష్, నాయక్, శ్రీను నాయక్, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్ల అమ్మకాలలో రికార్డు బ్రేకింగ్ సంబరాలు

**నల్లగొండ అర్బన్, జనవరి 10, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా మారుతి సుజికి పవన్ మోటార్స్‌లో డిసెంబర్ 2023 సంవత్సరంలో 400 కార్లకు పైగా ఒకే నెలలో అమ్మిన సందర్భంగా బుధవారం నల్లగొండ పట్టణ కేంద్రంలోని చర్లపల్లి అద్దంకి బైపాస్ రోడ్డులోని పవన్ మోటార్స్ రికార్డ్ బ్రేకింగ్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పవన్ మోటార్స్ మేనేజింగ్ డైరక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఒక డిసెంబర్ నెలలో 400కార్లు అమ్మిన సందర్భంగా మా సంస్థ ఉద్యోగస్తులు చాలా కృషి అభినందనీయమన్నారు. ఇక మునుముందు మన సంస్థను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. 2011 సంవత్సరంలో నల్లగొండ బ్రాంచ్ ప్రారంభమైన పవన్ మోటార్స్ ప్రస్థానం నేడు మిర్యాల గూడ, కోదాడ, సూర్యాపేట, భువనగిరి, చౌటుప్పల్, కొండమల్లేపల్లి, శేరిలింగంపల్లి, లింగంపల్లి, రాయదుర్గం, ఇబ్రహీంపట్నం, సఫిల్గూడ, మల్కాజ్‌గిరి బ్రాంచ్‌తో విస్తరించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో బిహెచ్ఓ రవిరెడ్డి, యంఓ కీర్తిరెడ్డి, పవన్‌మోటార్స్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## 12న మెగా రక్తదాన శిభిరం... హెల్త్ క్యాంప్‌ను విజయవంతం చేయండి

-రక్తదానం మరో వ్యక్తికి ప్రాణదానంతో సమానం..

-సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి



**పెద్దఅడిశర్లపల్లి,జనవరి10,ప్రభాతవార్త:** ఈ నెల 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నల్లగొండ రివర్ నిమ్స్,సూర్య హాస్పిటల్ ఆద్వర్యంలో పిఏపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తధాన శిభిరం,హెల్ క్యాంప్‌ను మండలంలోని ప్రజలు,యువకులు విజయవంతం చేయాలని పిఏపల్లి వాసి నల్లగొండ సూర్య హస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న పిఏపల్లి మండల కేంద్ర ంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద రక్తధాన శిభిరం,హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడం జరిగింది,శుక్రవారం ఉదయం 9గంటల సమయం నుంచి మధ్యాహ్నం 1గంటల సమయం వరకు క్యాంప్ నిర్వహించబడును, పిఏపల్లి మండల కేంద్రం,పరిసర ప్రాంతం యువకులు,ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు,ఈ క్యాంప్‌లో పేరు నమోదు చేసుకున్న వారికి అన్ని రకాల సాధారణ శస్త్ర చికిత్సలు,జనరల్ సర్జరీలు,మరియు బి.పి.ఈసీజీ,జీఆర్‌బిఎస్ వంటి రక్త పరీక్షలు కూడా ఉచితముగా చేయ బడును, రక్తదాతలందరూ రక్తదానం చేసి ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు, మీరు చేసే రక్తదానం ముగ్గురు ప్రాణాలను కాపాడుతుందని ఆయన అన్నారు, ఆసక్తి కలవారు కా ్యంప్ ఫోన్ నెం, 9121212541,9121212542,9121212543 గల నెంబర్లుకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

## వాసవి క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక

**చిట్యాల, జనవరి 10, ప్రభాతవార్త:**



వాసవిక్లబ్ చిట్యాల లెజెండ్, వాసవి వనతి క్లబ్ చిట్యాల నూతన కార్యవర్గాలను బుధవారం ఎన్నుకున్నారు. లెజెండ్ అధ్యక్షునిగా ప్రొద్దుటూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మేడిశెట్టి ఉమాశంకర్, కోశాధికారిగా ఇమ్మడి వెంకటేశ్వర్లు, వనిత క్లబ్ అధ్యక్షురాలిగా వనమా హైమావతి, ప్రధాన కార్యదర్శిగా వనమా మౌనిక, కోశాధికారిగా పోలా సరితలను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీరెల్లి సతీష్, జోన్ చైర్మన్ గుండా శ్రీధర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, శీలా సత్యనారాయణ, బుస్సా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఇంటింటికి అయోధ్య రాములవారి అక్షింతల పంపిణి

**కేతేపల్లి, జనవరి 10, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలంలో రెండు రోజులుగా ఇంటింటికి అయోధ్య రాములవారి అక్షింతలను పంపిణీ చేస్తున్నారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను మహిళలు, యువకులు, భక్తులు గ్రూపులుగా విడిపోయి ఇంటింటికి అక్షింతలను అందజేసి అయోధ్యలో ఈనెల 22న రాములవారి ప్రతిష్టపై వివరిస్తున్నారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను పూజలు చేసి వాటిని గ్రామంలో అందరికి పంపిణీ చేస్తున్నారు. ఈనెల 22న సాయంత్రం హిందువలందరూ తమ ఇంటిని అలంకరించుకుని ఇంటి ముందు వాకిట్లో ముగ్గులు వేసి అయిదు దీపాలను వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు గ్రామం పెద్దలు గ్రామస్తులందరూ కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది.



## మానవత్వం చాటుకున్న ఫోటోగ్రాఫర్స్

కోదాడ రూరల్, జనవరి 10 ప్రభాతవార్త



ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ అండ్ వీడియోగ్రాఫర్ రూ. 10 కుటుంబ భరోసా పథక ం, రూ. 100 కుటుంబ భరోసా పథకాలను సద్వినియోగం చేసు కోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కూకుంట్ల లాలు అన్నారు. గత ఐదు నెలల క్రితం మర్ల శేఖర్‌రెడ్డి హైదరాబాద్‌లో ఫోటోషూట్‌కు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఆకుపాముల వద్ద కారు ప్రమాదానికి గురి కావడంతో హైదరాబాద్‌లో చికిత్స పొంది బుధవారం ఇంటికి చేరుకున్నారు. శేఖర్‌రెడ్డి రూ. 10 కుటుంబ భరోసా సభ్యుడు కావడంతో తోటి ఫోటోగ్రాఫర్లు ఎంతో కొంత సహాయం చేసి ఆదుకుందామని తెలంగాణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. రాష్ట్రంలో ప్రతి ఫోటోగ్రాఫర్‌కు ఆర్థిక సహాయం అందించడానిక ముందుకు వస్తున్న ఫోటోగ్రాఫర్లందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరు యాదగిరి, గౌరవ సలహాదారులు బొమ్మల వెంకన్న, గొట్టం రవి, పిల్లుట్ల వెంకట్, మరికంటి లక్ష్మణ్, వత్సవాయి ఉపేందర్, ఎలమంచి రమేష్, శ్రీరామ్, న్యూ జెమిని ఉపేందర్, పొందూరు నాగరాజు, నర్సింహారావు, కృష్ణ, మణి తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వాసవి క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

కోదాడ రూరల్, జనవరి 10 ప్రభాతవార్త



కోదాడ వాసవి క్లబ్ నూతన కమిటీని బుధవారం పట్టణంలోని వాసవి భవన్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వంగవీటి నాగరాజు, కార్యదర్శిగా చిత్తలూరి భాస్కరరావు, కోశాధికారిగా వెంపటి ప్రసాద్‌లు ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ వాసవి క్లబ్ గతంలో కంటే ఎక్కువగా సేవా కార్యక్రమాలు నిర్వహించి పేరు ప్రతిష్టలు పెంచే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీని క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకట గురుమూర్తి, పబ్బా గీత, గరిణె శ్రీనివాసరావు, చల్లా విజయ్‌శేఖర్, డిస్ట్రిక్టు ఇంచార్జి జగిని ప్రసాద్, యాదా రాణి, రీజియన్ చైర్మన్ చల్లా లక్ష్మీనర్సయ్య, జోన్ చైర్మన్ ఇమ్మడి సతీష్‌బాబు, ఆర్‌సి పైడిమర్రి సతీష్‌బాబు, బండారు శ్రీనివాసరావు, సైదారావు, దేవరశెట్టి శంకర్‌రావు, సేకు శ్రీనివాసరావు, సేకు రమేష్, పత్తి నరేందర్, గుడుగుంట్ల సాయి, సాయి వాసు, నారాయణ, పందిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భర్త వేధింపులతో భార్య ఆత్మహత్య

కోదాడ రూరల్, జనవరి 10 ప్రభాతవార్త



పట్టణంలోని పాత పోస్టాఫీస్ వీధిలో భర్త వేధింపులు తాళలేక వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోదాడ వాసులను కలకలం రేపుతున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రమావత్ దుర్గ ఆ వీధిలో రెడిమేడ్ వస్త్ర దుకాణాన్ని నడుపుతుంది. ఆమె భర్త రాజు నిత్యం అనుమానించి వేధింపులకు గురి చేస్తుండడంతో వేధింపులు తట్టుకోలేక బుధవారం దుకాణంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమెకు కుమారుడు ఉన్నాడు. భర్త వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకుందని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు మృతురాలి తండ్రి భావ్‌సింగ్ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపారు.

## ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, జనవరి 10 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్‌లో 10వ తరగతి, ఇంటర్మీడియెట్‌లో ప్రవేశాలకు ఈ నెల 11 తుది గడువు అయినందున దరఖాస్తులు చేసు కోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, కోఆర్డినేటర్ మైనం శోభన్‌బాబు తెలిపారు. ప్రభుత్వం గడువు పొడిగించినందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు కోరే అభ్యాసకులు సెల్ నెంబర్ 99481 67007ను సంప్రదించాలన్నారు.

## ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

నడిగూడెం, జనవరి 10 ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటుకై అర్హులైన పట్టభద్రులంతా దరఖాస్తులు చేసుకోవాలని కోదాడ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ కోరారు. గతంలో ఓటు హక్కు కలిగిన వారు సైతం కొతగా దరఖాస్తు చేసుకుని పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో నమోదుకు డిగ్రీ మెమో ఒరిజినల్, ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఓటర్ ఐడి కార్డు, పాస్‌ఫోటో, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, ఈ మెయిల్ ఐడి తదితర వివరాలను దరఖాస్తు ఫారంలో పేర్కొనాలన్నారు. 2020 నవంబర్‌లోపు డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ లోగా ఓటు హక్కుకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## రోడ్డెక్కిన లారీ డ్రైవర్లు

### హిట్ అండ్ రన్ న్యాయసంహిత చట్టాన్ని రద్దు చేయాలని ధర్నా

కోదాడ రూరల్, జనవరి 10 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన హిట్ అండ్ రన్ న్యాయసంహిత చట్టాన్ని రద్దు చేయాలని పట్టణంలోని బైపాస్ రోడ్డులో లారీ డ్రైవర్లు బుధవారం ధర్నాకు దిగారు. లారీలను నడిరోడ్డుపై నిలిపి రోడ్డుకు అడ్డంగా బైఠాయించారు. కేంద్ర ప్రభుత ్వం తెచ్చిన చట్టంతో లారీ డ్రైవర్ల జీవితాలు బుగ్గిపాలవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లారీ డ్రైవర్ల ధర్నాతో విజయవాడ - హైదరాబాద్ రోడ్డుపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని డ్రైవర్లకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు.

## రేపు ఉపాధి హామీ పనులపై ఓపెన్ ఫోరం

చిట్యాల, జనవరి 10, ప్రభాతవార్త:

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చిట్యాల మండలంలో 2022 23 ఆర్థిక సంవత్సరానికి గాను సోషల్ ఆడిట్ ఫోరమ్ మీటింగ్ రేపు అనగా శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ లాజరస్ తెలిపారు.

## ఎమ్మార్పీస్ మండల అధ్యక్షుడిగా కొత్తపల్లి శ్రీను మాదిగ

అనంతగిరి, జనవరి 10 ప్రభాతవార్త



ఎమ్మార్పీఎస మండల అధ్యక్షుడిగా కొత్తపల్లి శ్రీను మాదిగను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మేడి పాపయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి చింతా బాబు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడిగా కొత్తపల్లి శ్రీనును ఎన్నిక చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రధాని మోదీ ఇచ్చిన మాటను నిలుపుకోకుండా మాదిగలను మోసం చేశాడని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డప్పు, చెప్పు కార్మికులకు నెలకు పెన్షన్ రూ. 5 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎమ్మార్పీఎస్ నాయకులు బండారు గురవయ్య, పున్నయ్య, ఇరుగు మహేష్, సురవల్లి కిరణ్, మాదుగుల గణేష్, కొండ్రు అజిత్, మందా సురేష్, చిన్నం బాబు, కొత్తపల్లి సుకుమార్, చిన్నం రవి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## ముగ్గుల పోటీలు

నడిగూడెం, జనవరి 10 ప్రభాతవార్త

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వ హించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి పోటీలను ప్రారంభించారు. విద్యార్థులు రంగు రంగులతో వేసిన ముగ్గులు ఆకట్టు కున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ధనవిజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పోటీల్లో కూడా రాణించాలన్నారు. తెలంగాణ ప్రజల సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులు వేయడం పట్ల విద్యార్థులను అభినందించారు. బాలికలందరూ నైపుణ్యతను పెంపొందించు కోవాలన్నారు. గెలుపొందిన బాలికలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎ. రేణుక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, జనవరి 10 ప్రభాతవార్త

2024-25 విద్యా సంవత్సరానికి గాను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి గాను ఈ నెల 20లోపు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. దరఖాస్తుల గడువు తేదీని ఈ నెల 20 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులన్నారు. రూ. 100 ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## స్వపరిపాలనా దినోత్సవం

నడిగూడెం, జనవరి 10 ప్రభాతవార్త



మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. డిఈవో, డిప్యూటీ డీఈవో, మంత్రులు, అధికారులు తదితర పోస్టుల్లో విద్యార్థులు చక్కగా వ్యవహరించారు. స్వపరి పాలనా దినోత్సవంతో ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యత తెలుసుకోగలిగామని విద్యార్థులు అన్నారు. ముగింపు సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి మాట్లాడుతూ చదువులో రాణించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. విద్యను బోధించిన గురువులను ఎప్పటికీ మర్చిపోవద్దన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్‌రావు, మోతీలాల్, ఉమావతి, ప్రకాష్‌రెడ్డి, అక్షపతి, షాకీర్, నర్సింహారావు, వెంకటరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తికి మద్దతు ధర ఇవ్వాలి

నడిగూడెం, జనవరి 10 ప్రభాతవార్త

ఆరుగాలం కష్టించి పండించిన పంటకు కనీసం మద్దతు ధర ఇవ్వాలని మండల రైతు సంఘం నాయకులు, సీపీఎం మండల కమిటీ సభ్యులు ఎస్‌కె. మస్తాన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని చెన్నకేశవాపురం, వేణుగోపాలపురం, కరివిరాల గ్రామాలలో పత్తి రైతులను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఎకరానికి రూ. 35-40 వేలు పెట్టుబడి పెట్టి రైతులు పత్తి సాగు చేశారన్నారు. కూలీల సమస్యతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దళారుల చేతుల్లో పత్తి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. క్వింటాకు కనీసం మద్దతు ధర రూ. 10,500 ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పత్తి రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉన్నందున ఆదుకోవాలని ఆయన కోరారు.

# అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా

### 15 మంది కూలీలకు గాయాలు

### ఆరుగురికి తీవ్ర గాయాలు

మునగాల, జనవరి 10 (ప్రభాతవార్త)

అదుపు తప్పి కూలీల ట్రాక్టర్ బోల్తా పడడంతో 16 మంది కూలీలు గాయపడిన సంఘటన మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కలకోవ గ్రామం నుండి ప్రతి రోజు ఉదయం జగన్నాధపురం మిరప తోటలో కూలీ పనుల నిమిత్తం వెళ్తున్నారు. రోజు వారీ క్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం మిరపతోటలో మిరపకాయలు వేరి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం సంభవించిన సమయం లో ట్రాక్టర్లో 20 మంది కూలీలు ఉండగా ఆరుగురికి తీవ్ర గాయాలు కాగా మరో 15 మందికి స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన



మునగలేటి తిరపతమ్మ, కుడుముల సావిత్రి, చిర్ర శిరీష, చిర్ర వీరమ్మ, బచ్చలకూరి రేణుక, మంద హేమ ఉన్నారు. గాయపడిన వారిని సూర్యాపేట జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న వేముల పుష్ప

చిట్యాల, జనవరి 10, ప్రభాతవార్త:



చిట్యాల పట్టణానికి చెందిన నూతి సైదులు అయ్యప్ప స్వామి ఇరుముడి కట్టుకున్న సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిభావం కలిగి ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో దేవనక పెద్దులు ఉన్నారు.

## మంత్రి కోమటిరెడ్డిని పరామర్శించిన జెడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి

బీబీనగర్, జనవరి 10 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని హైద్రాబాద్‌లోని ఆయన నివాసం లో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోట్లోళ్ల శ్యామ్‌గౌడ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, మాజీ ఎంపిటిసి వంజాల వెంకటేశంగౌడ్‌లు బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

బీబీనగర్, జనవరి 10 ప్రభాతవార్త



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో దీర్ఘ కాలంగా రెగ్యూలర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్న పార్ట్‌టైం అనే పేరుగల ఉపాధ్యాయులను మినిమం టైం స్కేల్‌లోకి మార్చి ఉద్యోగ భద్రత, 12 నెలల వేతనం కల్పించాలని తమ సమస్యలను పరిష్కరించాలని గురుకుల కార్యదర్శికి విన్నవించారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించినట్లు జిల్లా పార్ట్‌టైం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిట్యాల స్వామి, ఎస్.నవీన్, జి.అశోక్, స్వర్ణలత, పోతరాజు, ప్రవీణ్, కిరణ్‌దాస్, కిరణ్, లావణ్యల, నాగాపూర్ణ తదితరులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న 'దివీస్' ఉచిత వైద్య శిబిరాలు

చౌటుప్పల్, జనవరి 10 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం, ఎల్లంబావి గ్రామాల్లోని మండల పరిషత్ పాఠశాలల్లో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా॥జయంత్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించిన అనంతరం ఉచితంగా మందులను అందజేశారు. అదే విధంగా విద్యార్థులకు సమకూర్చిన ఉచిత స్కూల్ బ్యాగులు, సైండిల్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సర్పంచులు లావణ్య, కొండల్, ధర్మోజిగూడెం ఉప సర్పంచు ఉప సర్పంచు రామ కృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డి, మల్లేశం, ప్రధానోపాధ్యాయులు కె.విజయకుమారి, విజయమ్మ, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.



## మునగాలకు చేరుకున్న పాదయాత్ర

మునగాల, జనవరి 10 ప్రభాతవార్త



కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించడంతో కోదాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుడుముల శ్రీనివాసరావు కోదాడ నుండి అర్వ పల్లి దర్గా వరకు పాదయాత్ర చేపడతానని గతంలో ప్రకటించిన నేపథ్యంలో బుధవారం తన మొక్కు తీర్చుకునేందుకు గాను కోదాడ నుండి అర్వపల్లి దర్గా వరకు చేపట్టిన పాదయాత్ర బుధవారం మునగాలకు చేరుకుంది. పాదయాత్ర మునగాలకు చేరుకున్న సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు కుడుముల శ్రీనివాసరావుకు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండి రషీద్, జాను, గట్టు వెంకన్న, జిల్లా జాను, రామకృష్ణ, మహేష్, జయరాజు, రాజేంద్రప్రసాద్, నరేష్, నరేందర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా సైన్స్‌ఫేయిర్

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 10 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాణపురంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన పలు వైజ్ఞానిక ప్రదర్శనలను ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, సర్పంచు సికిలమెట్ల శ్రీహరి, ఎంపిటిసి గాలయ్యలు సందర్శించి పరిశీలించారు. అయోధ్య రామ మందిర నమూనా సభికులను ఆకట్టుకుంది. ప్రతిభ గల విద్యార్థులను మరింతగా ప్రోత్సహిస్తే వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆశీర్వాదం తదితరులున్నారు.

## క్రైస్తవులకు దుస్తుల పంపిణీ

నడిగూడెం, జనవరి 10 ప్రభాతవార్త



మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన డాక్టర్ జంపాల శ్రీను తన కుమార్తె డాక్టర్ తేజస్వి పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలోని క్రైస్తవులకు బుధవారం ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. నిరుపేదలకు సహాయం చేయడం తనకెంతో సంతృప్తినిచ్చిందన్నారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జంపాల శ్రీను పేర్కొన్నారు. గతంలో వైద్య శిబిరాలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ నవీన్, డాక్టర్లు సంధ్య, రవితేజ, ధరణి, కిరణ్, కళాకారులు శ్రీను, రాములు, కోటయ్య, సైదులు, నరేష్ పాల్గొన్నారు.

## బెల్టు షాపులను మూసివేయాలి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 10 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న బెల్టు షాపులను వెంటనే మూసివేయాలని ఎస్ఐ రాఘవేందర్ కోరారు. ఈ మేరకు బెల్టు షాపుల నిర్వాహకులతో కలిసి బుధవారం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం మేరకు బెల్టు షాపులను మూసివేయాలన్నారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## వట్టిపల్లి సర్పంచ్‌కు మాతృవియోగం

### ...నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

మర్రిగూడ,10జనవరి,ప్రభాతవార్త:



మర్రిగూడ మండలంలోని వట్టిపల్లి గ్రామ సర్పంచ్ కల్లు నవీన్‌రెడ్డి తల్లి కల్లు జయమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆమె మృత దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరా మర్శించి సానుభూతి తెలిపారు.అనంతరం టిఆర్ఎస్ శ్రేణులతో కలిసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన వెంట ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి,జెడ్పీటిసి పాశం సుఖేందర్‌రెడ్డి,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్,తదితరులు ఉన్నారు.

## వికసిత భారత్ సంకల్పయాత్ర

మోతె,10జనవరి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో భారత ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.బుధవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర ప్రోగ్రాం సందర్భంగా ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి.సుచరిత, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, జయసుధ, ఎల్‌టి వెంకన్న, ఆశ వర్కర్లు, బ్యాంక్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఒక్క కొడుకుంటే కీడట ..
## కీడుకు విరుగుడు గాజులట ?

చింతపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక వింత ఆచారం వెలుగులోకి వచ్చింది. అది నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో కూడా విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. అసలు విషయం ఏమిటంటే ఎవరికైనా ఒక్క కొడుకు ఉంటే ఇంటికి కీడు అంట. ఆ కీడుకు విరుగుడు ఇద్దరు కొడుకులు ఉన్న వారు ఒక్క కొడుకు ఉన్న వారికి గాజులు వేయించాలట. ఇప్పుడు ఆ గాజుల కానుక ప్రచారం మండలంలో కలకలం రేపుతోంది. ఒక్క కొడుకు ఉన్న మహిళలు .. ఇద్దరు కొడుకులు ఉన్న ఐదుగురి మహిళల వద్ద డబ్బులు తీసుకుని, ఐదు రకాల గాజులు వేసుకోవాలనే మూఢ నమ్మకం ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఈ సంప్రదాయం ఫాలో కాని యెడల కీడు జరుగుతుందనే ప్రచారం ఊపందుకోవడంతో ట్రెండ్‌ను ఫాలో అవుతున్నారు అడపడచులు. ఇప్పుడు మండలంలో ఎక్కడ చూసినా గాజుల చర్చే సాగుతోంది. దాంతో మూఢ నమ్మకాల పుణ్యమా అని, గాజుల దుకాణదారులకు భలే గిరాకీ తగిలింది. గాజులకు కూడా డిమాండ్ పెరిగింది. కాగా ఈ మూఢ ప్రచారాన్ని నిపుణులు కొట్టి పారేస్తున్నారు. ఇలాంటి మూఢ నమ్మకాలని నమ్మవద్దని సూచిస్తున్నారని, ఏదేమైనా ట్రెండ్ ఫాలో అవ్వాల్సిందే అంటున్నారు మహిళలు.

## ఐదవ తరగతి ప్రవేశాల కోసం
## దరఖాస్తుల ఆహ్వానం

**బిసి గురుకుల ప్రిన్సిపాల్ రజనీకాంత్**

**నాగార్జునసాగర్, జనవరి 10, ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ,బిసి,జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాలు 2024 25 విద్యా సంవత్సరం కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నాయని మహాత్మా జ్యోతిభా పూలే గురుకులం నాగార్జునసాగర్ ప్రిన్సిపాల్ రజనీకాంత్ బుధవారం తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు డిసెంబర్ 18 నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆఖరి తేది ఈనెల 20 వరకు అవకాశం ఉందని అన్నారు. 2023 24 విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

## తోటి లారీ డ్రైవర్‌కు
## ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, జనవరి 10, ప్రభాతవార్త:



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన తోటి డ్రైవర్ వైద్య ఖర్చులకు లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు నగదు అందజేసి అండగా నిలిచారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన రుద్రారపు వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న శ్రీరామాంజనేయ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు తోటి డ్రైవర్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10వేల నగదును సేకరించారు. ఈమొత్తం నగదును బుధవారం బాధితుడికి అసోసియేషన్ సభ్యులు అందజేశారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు లోడె సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పాలకూరి రాకేష్,మెట్టు,నాగశంకర్, నందిపాటి మహేష్, వీరమల్ల బాలరాజు, లోడే రవితేజ, పాలకూరి రాము, ఆవుల వేణు, మెట్టునరేష్ తదితరులు ఉన్నారు.

## బాలయ్య మృతికి
## కాంగ్రెస్ నాయకుల నివాళి

రామన్నపేట, జనవరి 10, ప్రభాతవార్త:

రామన్నపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మధురకవి, గోదాసు బాలయ్య (పేపర్‌బాలయ్య) అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ కేంద్రంలోని బాలయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరొద్దీన్, మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, వార్డు సభ్యులు లెంకలప్రవీణ్, ప్రసాద్, కొమ్ము శేఖర్, నాయకులు రామినిరమేష్, జెల్ల వెంకటేశం, కొత్తపల్లి అబ్రహం కుమార్, లవణంసాయి, మొహమ్మద్ అజార్, బర్ల స్వామి, మోటె క్రాంతి తదితరులు ఉన్నారు.



## శబరిమలకు బయలుదేరిన
## అయ్యప్ప స్వాములు

మోతె,10జనవరి,ప్రభాతవార్త:



మండలంలోని సిరికొండ గ్రామంలో అయ్యప్ప స్వాములు 41 రోజుల దీక్ష పూర్తి చేసుకుని అయ్యప్ప దర్శనంకోసం బుధవారం శబరిమల బయలు దేరి వెళ్లారు. కార్తీక మాసంలో అయ్యప్ప దీక్షపూనిన స్వాములు గ్రామంలోని శివాలయంలో గణపతి హోమం నిర్వహించి, తదుపరి నారాయణరెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకుని శబరిమలై తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ మాలధారణతో మానసిక ప్రశాంతతత లభిస్తుందని అన్నారు. నేటి యువత దురలవాట్లకు తొందరగా ఆకర్షితులై భవిష్యత్తులు పాడు చేసుకుంటున్నారని ,అట్టి యువత అయ్యప్ప మాల ధరించడం వల్ల దుర్వసనాలను అధిగమించవచ్చని , సన్మార్గంలో నడవడానికి ఈ దీక్ష ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామంలో ప్రతి ఏటా అయ్యప్ప మాల ధారుల సంఖ్య పెరుగుతోందని, ఇందులో అధికంగా యువకులు ఉండటం శుభసూచకం అన్నారు. ఇరుముడి కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వాములు నారాయణ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యం లో ఇరుముడి కట్టుకుని శబరిమలై బయలు దేరారు.ఈ కార్య కమంలో గురుస్వాములు మహేందర్‌రెడ్డి,అవిలయ్య, జాన్‌గౌడ్, వెంకన్న, నాగయ్య, రాజేష్, వినోద్,ఎల్లయ్య, సైదులు, రవి,పరమేష్, మధు, గోపి, మహేష్, రాకేష్,యశ్వంత్, మల్లయనయ, స్వాములు, గ్రామ ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి రానున్న శ్రీరాంసాగర్ నీరు

మోతె,10జనవరి,ప్రభాతవార్త:



మండలానికి రానున్న శ్రీరాంసాగర్ నీరు రానున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి తెలిపారు.బుధవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులు శ్రీరాం సాగర్ నీరు సరిగా రాక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. మోతే మండల రైతుల సమస్యలను తాను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిల దృష్టికి తీసుకురాగా, వారు సంబంధిత అధికారులను ఆదేశించినట్లు సంతోష్‌రెడ్డి తెలిపారు.

## ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా
## ..ఎమ్మెల్యే బాలు నాయక్


దేవరకొండ,10జనవరి,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలం కమలాపురం గ్రామంలో ఉమ్మడి ముదిగొండ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలునాయక్‌కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నరసింహ, ఎంపిపి జానీ యాదవ్, పిసిసి సభ్యులు జాల నర్సింహారెడ్డి, దుడిపాల వెనుధర్‌రెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మర్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి ,సిరందాసు కృష్ణయ్య,మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్‌రెడ్డి, నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, లోకసాని కృష్ణ, డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శి వెంకటయ్య గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు యుసుఫ్, స్థానిక ఎంపిటిసి జీవన్‌రెడ్డి,సర్పంచులు నార్య నాయక్, గోపాల్, జగన్, లోచన్ సింగ్, సత్యం కుమార్ , తదితరులు ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కంకణాల వెంకట్‌రెడ్డి

చింతపల్లి, ప్రభాతవార్త :




చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన కనకటి ప్రశాంతి నరేష్ యాదవ్ కుమారుడు బాలగంగాధర్ తిలక్‌యాదవ్ మొదటి పుట్టినరోజు వేడుకలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఆయన వెంట నసర్లపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ యాదగిరి, గొల్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేష్, పంచాయతీ కార్యదర్శి బాలుయాదవ్, గుణమోని కొండల్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

నూతనకల్,10జనవరి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామానికి చెందిన చెవుల రాములు ఇటీవల మృతి చెందగా, తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమల రావు ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి క్వింటా బియ్యం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొప్పర్ల బాబు, మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వర్ రావు,గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, వార్డు మెంబర్ బయ్య లింగయన, సీనియర్ నాయకులు నక్క వెంకన్న, మల్లెబోయిన ప్రవీణ్, గాజుల అమృతయ్య, గాజుల అంద్రయ్య, సోమయ్య,జానయ్య, స్టాలిన్, బొడునడ సూరయ్య,కృష్ణ, గంగయ్య, కట్ట కృష్ణ, ఎనుగుతల కృష్ణ, బొప్పాయి ఎల్లయ్య, బొజ్జ వెంకన్న, కొరివి యాకయ్య, ఉన్నారు.

## వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ పౌరసత్వంపై హైకోర్టు విచారణ

### - వివరాలతో రావాలని ఆదేశించిన హైకోర్టు - శుక్రవారం వరకు కేసు వాయిదా

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ మాజీ శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్ పౌరసత్వం పై హైకోర్టులో బుధవారం విచారణ కొనసాగింది. విచారణ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి రమేష్‌బాబు న్యాయవాదిని కొన్ని ప్రశ్నలు వేశారు. రమేష్‌బాబు కోర్టును తప్పుదోవ పట్టించారా లేదా... అంటూ చెన్నమనేని న్యాయవాదిని కోర్టు ప్రశ్నించింది. కోర్టును తప్పుదోవ పట్టించే వాళ్లకు ఉపశమనం ఎందుకు కల్పించాలన్న వాదనను హైకోర్టు పరిశీలించింది. 2018 ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో జర్మనీ పౌరసత్వంతో పోటీ చేసారని హైకోర్టు స్పష్టం చేసింది. జర్మనీ పౌరసత్వంతోనే ఇంకా ప్రయాణాలు చేస్తున్నారా అంటూ హైకోర్టు ప్రశ్నించింది. 2018 ఎన్నికల సందర్భంగా జర్మనీ పాస్ పోర్టు మీద ప్రయాణం చేశారని ఆది శ్రీనివాస్ తరుపున న్యాయవాది రవికిరణ్ రావు కోర్టుకు తెలిపారు. 2019లో ఓసిఐ కార్డుకు అప్లై చేశారని సీనియర్ కౌన్సెల్ రవి కిరణ్ కోర్టుకు వివరించారు. 2019 సెప్టెంబర్‌లో ఓసిఐ కార్డు తీసుకునేటప్పుడు జర్మనీ పౌరసత్వం కలిగి ఉన్నాడని సీనియర్ కౌన్సెల్ రవికిరణ్ తెలిపారు. గత సంవత్సర కాలంలో చెన్నమనేని ప్రయాణాలు, పూర్తి వివరాలు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. చెన్నమనేని రమేష్‌బాబు పౌరసత్వం వివాదంపై పూర్తి వివరాలతో రావాలని కేంద్ర హోం శాఖ, రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే శుక్రవారంకు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. కాగా ఇటీవల 2023 నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో రమేష్ బాబుపై ఉన్న కేసు ఆధారంగా బిఆర్ఎస్ టికెట్ కేటాయించలేదు. దీంతో చెన్నమనేని ఎన్నికల్లో పోటీ చేయలేదు.

## ప్రధానోపాధ్యాయులు లాక్యా సేవలు అభినందనీయం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం ఎన్గల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన లాకవత్ లాక్యా సేవలు అభినందనీయమని గ్రామ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య అన్నారు. లాక్యా చెక్కపల్లి పాఠశాలకు బదిలీపై వెళ్లగా బుధవారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ సత్తయ్య మాట్లాడుతూ ఎన్గల్ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రధానోపాధ్యాయులు లాక్యా ఎంతగానో కృషి చేశారని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేశారని అన్నారు. 10 సంవత్సరాలు ఒకే గ్రామంలో పని చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా లాక్యను శాలువాతో సన్మానించి, మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులి మంజుల మనోహర్, విద్యా కమిటీ చైర్మన్ కుసుంబ జనార్ధన్, నాయకులు ఏసు, ప్రసాద్, గడ్డం దేవయ్య, లాండె తిరుపతి, ప్రధానోపాధ్యాయులు గుర్రం కృష్ణా రెడ్డి, నరేందర్, ఉపాధ్యాయులు యాదగిరి, వంగ తిరుపతి, శ్రీలత, జమున, సంఘవి, అనూష తదితరులున్నారు.



## చిన్నారుల అశ్లీల చిత్రాలు అప్లోడ్ చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

వేములవాడ, ప్రభాతవార్త.

చిన్నారుల వీడియోలను చిత్రీకరించి, యూట్యూబ్ ఛానల్‌లో అప్లోడ్ చేస్తున్న వ్యక్తిపై వేములవాడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన అరవింద్ అనే వ్యక్తి పోర్న్ వీడియోలు అప్లోడ్ చేస్తున్నట్లు హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ పోలీసుల సమాచారంతో మంగళవారం వేములవాడ రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఇప్పటి వరకు 729 నీలి చిత్రాలను అప్లోడ్ చేసి 30వేల రూపాయలు సంపాదించాడని పోలీసుల విచారణలో తేలింది. సెక్షన్ 67, (67బి) ఐటి కింద కేసు నమోదు చేసి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించామని రూరల్ సిఐ కృష్ణ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోర్న్ వీడియోలు చూసిన, యూట్యూబ్‌లలో అప్లోడ్ చేసిన సైబర్ నేరం కింద కేసు నమోదు చేస్తామని అన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా బెజ్జంకి సుమన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వంతడుపుల శంకర్, ప్రధాన కార్యదర్శిగా శ్యాగ రవీందర్, క్యాషియర్‌గా శ్యాగ సురేష్, ఆర్గనైజర్‌గా ఢిల్లీ నర్సయ్యలు నియామకమయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని అంబేద్కర్ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## పరామర్శ

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం గన్నేవానిపల్లె గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కోడాటి దేవరాజ్ అనే వ్యక్తి గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం వారి నివాసం వద్ద మృతిని కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు ఎళ్ల బాల్ రెడ్డి పరామర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అదేవిధంగా మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయనతో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింహులు, యూత్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఎద్దండి మహేందర్, సీనియర్ నాయకులు ఉచిడి బాల్ రెడ్డి తదితరులున్నారు.

## సంతానం కలగలేదని ఉరివేసుకొని ఆత్మహత్య

ముస్తాబాద్, ప్రభాతవార్త.



సంతానం కలగలేదని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ముస్తాబాద్ మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముస్తాబాద్‌కు చెందిన గొట్టె ఇంద్రయ్య (45) అనే వ్యక్తికి పెళ్లయి ఏడు సంవత్సరాలు గడుస్తున్న సంతానం కలగలేదు. దీంతో మనస్తాపానికి గురై జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని తల్లి కమలమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన కరెంట్ రామస్వామి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని బుధవారం చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. జడ్పిటిసి వెంట స్థానిక నాయకులు నాగరాజు గౌడ్, ఏగోలపు శ్రీనివాస్, అంజయ్య, సురేందర్ రావు, నవీన్, అనిల్ ఉన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని రోడ్డు ప్రమాదంలో ఫీల్డ్ అసిస్టెంట్‌కు గాయాలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



గుర్తు తెలియని వాహనం ఢీకొని రోడ్డు ప్రమాదంలో మండలంలోని బదనకల్‌కు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్ రావుకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలో బుధవారం సాయంత్రం చోటు చేసు కుంది. వివరాల్లోకి వెళ్తే రాజేశ్వర రావు మండల పరిషత్ కార్యా లయంలో తన విధులు పూర్తి చేసుకొని బదనకల్‌కు తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతోరాజేశ్వర్ రావుకు తీవ్ర గాయాలు కావడంతో రోడ్డుపై రక్తపు మడుగులో పడిపోయారు. గమనించిన స్థానికులు అంబులెన్స్‌లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయాల కావడంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపడంతో వెంటనే హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు.

## గండి లచ్చపేటలో అయోధ్య శ్రీరామ అక్షింతల శోభయాత్ర

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో రామ జన్మభూమి అయోధ్య శ్రీ రామ అక్షింతల శోభయాత్ర నిర్వహించి, గ్రామస్తులకు ఇంటిం టికి అక్షింతలను స్థానిక నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 22న జరిగే శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సమయంలో ప్రతీ ఒక్కరూ శ్రీరామ జయ రామ అనే మహా మంత్రాన్ని పఠించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద మనిషి బల్లెపు దేవయ్య, వైస్ ఎంపిపి జంగిటి అంజయ్య, ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, ఉప సర్పంచ్ రవి, నాయకులు బాబు, శంకర్, శ్రీనివాస్, కిషన్, పర్శయ్య, బాలయ్య, సుధాకర్, రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ స్థాయి కమిటీ సమావేశాలు కోరం లేక నిర్వహించబడలేదు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

బుధవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించవలసిన 1, 2, 3, 4, 5, 6, 7వ జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు కోరం లేనందున నిర్వహించబడలేదని జడ్పి సిఈవో శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కూలీల హాజరుశాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలి

## సమీక్షా సమావేశంలో కలెక్టర్ హరిచందన



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:** జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ ద్వారా అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం,స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంక్ లింకేజి,స్త్రీ నిధి ఇతర కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో నిర్థిష్ట కార్యాచరణతో పకడ్బందీగా అమలుచేసి ఆయా కార్యక్రమాల లక్ష్యంపూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధిసంస్థ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో డిఆర్‌డిఏ ద్వారా అమలుచేస్తున్న ఆయా కార్యక్రమాలను సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని మండలాలలో అభివృద్ధి పనులు వెనుకబడి ఉన్నాయని, అందుకు గల కారణాలను ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా కూలీల హాజరుశాతం పెరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.నాంపల్లి మండలంలో సరాసరి కూలీలకు అతితక్కువ వేతనంకు గల కారణాలు తెలుసుకుని పనులు గుర్తించి కూలీలకు ఉపాధిహామీ పనులు కల్పించాలని ఏపిడిని ఆదేశించారు.మిర్యాలగూడ మండలంలో సరాసరి లేబర్ టర్నౌట్ తక్కువగా ఉందని మెరుగు పరచాలని కోరారు. మొబైల్ ద్వారా హాజరు శాతం గురించి దాని ఫలితాల గురించి అడిగి తెలుసుకున్నారు.మండలం,గ్రామాల వారీగా చేయవలసిన పనులను గుర్తించి లేబర్ టర్నౌట్ పెంచాలని ఆదేశించారు.గ్రామాల వారీగా ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు,అవసరం అయితే మేట్స్‌లలో చదువుకున్న మొబైల్ వాడకంలో పరిజ్ఞానం ఉన్నవారి చేత మొబైల్ యాప్‌లో హాజరు వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన నర్సరీలు వాటి వివరాలను అధికారులు ఆమెకు వివరించారు. అంతేగాక తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, సంపదవనాలు, సీఎం గిరి వికాసం, బడ్జెట్‌తో పాటు బ్యాంకు లింకేజీ వివరాలు, శిక్షణ కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంత ప్రజలు బాగుపడేలా జీవనోపాదులు కల్పించాలని ఆమె తెలిపారు. గ్రామాలవారిగా, మండలాల వారీగా ప్రజలకు ఎందులో ఉపాధి అవకాశాలు మెరుగుగా ఉన్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆ విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు.వ్యవసాయ ఇతర శాఖల భాగస్వామ్యం చేసుకొని ఆయా అధికారులతో సంప్రదింపులు చేయాలన్నారు.స్త్రీ నిధిద్వారా రుణాల మంజూరులో ఆశించిన ప్రగతి లేదని లక్ష్యం మేర రుణాలు మంజూరు చేసి ప్రగతి మెరుగు పరచాలని ఆమె ఆదేశించారు.స్వయంసహాయక సంఘాల బ్యాంక్ లింకేజీ సమీక్షించి, ఎన్‌పిఏ ఎక్కువగా వుందని,రెండుశాతంలోగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో లబ్ధిదారులకు 9రకాల పెన్షన్లు అందిస్తున్నామని అందులో ఆసరా వృద్ధాప్య, వికలాంగ, వితంతు, మొదలగు పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపేరు. కొత్తగా ఆసరా పెన్షన్‌ల కోసం వచ్చిన దరఖాస్తులు డేటా క్రోడీకరించి సిద్ధం చేయాలని సూచించారు.యువతకు ఇంగ్లీషు, కంప్యూటర్ ట్రైనింగ్ శిక్షణ ఏర్పాట్లను గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కువగా సదరం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని తెలుపగా, కలెక్టర్ వెంటనే స్పందించి ఫిబ్రవరి మాసం మొదటి వారంలో ప్రత్యేక క్యాంపుల నిర్వహణ కోసం తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. జిల్లాలోని ఆర్థోపెడిక్ డాక్టర్లకు తగుఆదేశాలు జారీ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ను ఆదేశించారు.ఈసమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిఆర్‌డి ఓ కాళిందిని, ఏపిడిలు, ఏపిఎంలు పాల్గొన్నారు.



# కాచారం గ్రామంలో అక్రమ మైనింగ్ ఆపండి



### పర్మిషన్ పేరుతో భయపెడుతున్న నిర్వాహకులు

### గుట్టపై తెల్లరాయి దోపిడి జరిగితే కాచారం గ్రామస్తులు నష్టపోక తప్పదు

### జిల్లా కలెక్టర్, పర్యావరణ ఇంజనీర్‌లను వినతి పత్రం ద్వారా కోరిన కాచారం గ్రామస్తులు

**దేవరకొండ,10జనవరి,ప్రభాతవార్త:** దేవరకొండ మండలం కాచారం గ్రామంలో ఉన్న తెల్లరాయి గుట్టకు కొన్నేళ్ల క్రిత అమాయక ప్రజలను అడ్డుపెట్టుకుని మైనింగ్ పర్మిషన్ తీసుకున్నారు. గడువు తీరినా, ఇంకా పగ పట్టి కన్నేసి కొంతమంది అక్రమ పర్మిషన్ తీసుకుని కోట్ల రూపాయల విలువ గల తెల్లరాయిని దోచుకోవడానికి కుట్రతో మోసం చేయాలని చూస్తున్నారని ,అక్రమ మైనింగ్‌తో భయాంధోళనకు గురి చేస్తున్నారని,అక్రమ పర్మిషన్ తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కలెక్టర్, పర్యావరణ ఇంజనీర్‌లను గ్రామస్తులు వినతి పత్రం ద్వారా కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గుట్టకు గ్రామం ఆనుకొని ఉండటంతో గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ స్థలం లేకపోవడంతో తెలంగాణ క్రీడా ప్రాంగణం, స్మశానవాటిక, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం తదితర పలు అభివృద్ధి పనులను గుట్ట ప్రాంతంలో నిర్మించుకోవడం జరిగిందని అన్నారు.ఈ మైనింగ్‌వల్ల చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములు,బోరు బావులకు నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. గ్రామానికి సరఫరా అయ్యే మంచినీటి బోరుబావులు ఉన్నాయని వారు తెలిపారు. బండలను బ్లాస్టింగ్ చేయడంతో చుట్టుపక్కల పంట పొలాలకు నష్టం వాటిల్లుతోందని, అదేవిదంగా గతంలో ఎంతోమంది అనారోగ్యపాలు అయ్యారని, కళ్లు , ఊపిరితిత్తుల వ్యాధులు, కాళ్లు చేతులు విరగడంతోపాటు ఎంతోమంది ప్రాణాలు పోయాయని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేశారు. వెంటనే మైనింగ్ ఆపాలని హెచ్చరించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు తెలిపామన్నారు. అక్రమ మైనింగ్ పర్మిషన్‌కు పాల్పడి పనులు చేపడితే గ్రామస్తులంతా ఉధ్యమించి తరిమి కొడతామని హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చినవారిలో కాచారం గ్రామ ప్రజలు , యువకులు ఉన్నారు.



# కలెక్టర్‌ను అభినందించిన చొల్లేటి ప్రభాకర్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హరిచందన దాసరిని విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య ప్రస్థానం పుస్తకాన్ని, 365 డేస్ ఆఫ్ రిటైర్డ్ లైఫ్ పుస్తకాన్ని కలెక్టర్ కు ఆయన అందజేశారు.జిల్లా అభివృద్ధి కి తన వంతుగా సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.

# చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు



**నార్కట్‌పల్లి, జనవరి 10 ప్రభాతవార్త**

నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పుట్టినరోజు సందర్భంగా ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం స్వామి వారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను, శేష వస్త్రాలను అందజేసి వేదాశీ ర్వచాలను అందజేశారు.నార్కట్‌పల్లి, చెర్వుగట్టు, యల్లారెడ్డిగూడెంలతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి,వారాల రమేశ్, చిక్కుళ్ళ శివ, శ్రీనివాస్, హరికృష్ణ,రమేశ్, సతీష్, రాజు,శ్రవణ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత స్వయంకృషితో అభివృద్ధి చెందాలి - ఎమ్మెల్యే




**నార్కట్‌పల్లి, జనవరి 10 ప్రభాతవార్త**

యువత స్వయం కృషితో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు వద్ద స్థానిక యువత ఏర్పాటు చేసిన న్యాచురల్ టీ షాపును ప్రారంభించి మాట్లాడారు.స్వయం ఉపాధితో ముందుకు సాగాలనుకునే వారికి ప్రభుత్వం కూడా అండగా ఉంటుందని ఆయన అన్నారు.నైపుణ్యాలను సంపాదించుకుని వాటిపై మరింత ఉజ్వలమైన భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, నిర్వాహకులు మామిడి వెంకన్న, స్థానిక నాయకులు సత్తయ్య, వెంకన్న, గిరి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యల్ఐసి ఉద్యోగుల వన్ అవర్ సమ్మె

## తక్షణమే వేతన సవరణకు డిమాండ్

దేవరకొండ,జనవరి 10,ప్రభాతవార్త

ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఎల్ఐసి ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని యల్ఐసి క్లాస్1 ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జె.శంకర్ నాయక్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు పి.శంకర్, ఐసిఈయూ నాయకులు కామ్రేడ్ వి.శ్రీనివాసులు, ఐ.లక్ష్మీ నారాయణలు పిలుపు నిచ్చారు. ఎల్ఐసి లో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ క్లాస్ వన్ ఆఫీసర్స్ అసోసియేషన్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్, ఐసీఈయూ ఆధ్వర్యంలో బుధవారం ఒన్ అవర్ సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎల్ఐసి లో ఉద్యోగులకు 2022 ఆగస్టు ఒకటో తేదీ నుంచి వేతన ఒప్పందం బకాయి ఉన్నప్పటికీ ఇప్పటివరకు చర్చలకు పిలవకపోవడం ఎంతో దారుణమన్నారు. ఏడాదికి ఏడాది రిటైర్మెంట్లు పెరుగుతున్నప్పటికీ నూతన రిక్రూట్మెంట్ లేకపోవడంతో ఉన్న సిబ్బందిపై అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నూతన నియామకాలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమ్మెకు పలువురు




ఉద్యోగులు తమ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లాస్ వన్ ఆఫీసర్స్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు, ఐసిఈయు నాయ కులు సంతోషిరాణి, వి.లీమ్యానాయక్,డి.రఘురాంనాయక్, యం. సురేష్ నాయక్, పి.శశికిరణ్, శ్రీనివాసరావు, ధనుంజయుడు, అధ్యక్షులు ఆర్.బి.నరేందర్,కె.సత్యనారాయణ, ఆంజనేయులు, యం.జోగిరెడ్డి, ఎ.రవీందర్, చిలుకూరి పరమేశం, ఆర్.వెంకట్‌రాంప్రసాద్, డి.విజయ్ కుమార్‌గౌడ్, పి.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



సమాచార హక్కు పరిరక్షణ సమితి కాలమానిని నల్గొండ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆవిష్కరించారు. బుధవారం నల్గొండ కలెక్టరేట్‌లో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మరబోయిన కేశవులు, జల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దుష్యర్ల సత్యనారాయణలతో కలసి 2024 సంవత్సరం కాలమనిని ఆవిష్కరించారు. ఈసందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి 2019 నుంచి చేపట్టిన కార్యక్రమాలను, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో సమాచా హక్కుపరిరక్షణ సమితి చేపట్టిన ఓటర్ చైతన్య కార్యక్రమాలను సమాచారహక్కు పరిరక్షణ సమితి జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు కలెక్టర్‌కు వివరించారు. 2024-2025 సంవత్సరంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూడా సమాచార హక్కు పరిరక్షణ సమితి విస్తృతంగా ఓటర్ చైతన్య కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా కోఆర్డినేటర్ వెంకట్ యాదవ్, జిల్లా మహిళా కోఆర్డినేటర్ సాయిశ్రీ, నోముల క్రాంతి యాదవ్,రాజేందర్, కమ్మంపాటి నర్సింహ, కట్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు శ్రీరామ అక్షింతలు పంపిణీ

మోత్కూర్ ప్రభాతవార్త:

శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య రాముల వారి అక్షింతలు మన దత్తప్పగూడెం గ్రామంలో బుధవారం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళలు ఎంతో ఆనందకరంగా మంగళహారతి పట్టి ఘన స్వాగతం పలికారని సంయోజక్ గుంటి సతీష్ కుమార్ తెలిపారు. అ అక్షింతల కలశాన్ని తీసుకురావడినిక దత్తప్పగూడెం ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, సభ్యులు బరిగల కోటేష్, ఘనగాని రమేష్, పులుసాని ఉదయ్ కుమార్ రెడ్డి, మామిడి కిషన్ రావు, నాయిని ఉపేందర్, బ్యాండ్ చప్పుడుతో దత్తప్పగూడెం గ్రామంలో ఘనంగా ఊరేగింపు నిర్వహించి గ్రామానికి తీసుకు రావడం జరిగింది. బుధవారం ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా పూజలు నిర్వహించి ప్రతి గడపగడపకు అక్షింతల పంపిణీ కార్యక్రమం జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలుగు సోమయ్య



శోభ, ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, గ్రామ పెద్దలు దేశపాక నాగేష్, ఘనగాని యాదగిరి, నవీన్ రెడ్డి, వంగూరి శ్రీకాంత్, వల్లపు సత్తయ్య, నారమళ్ళ రవి, నోముల సాయిలు, నాయిని ఉపేందర్, గుండు యాదగిరి, వల్లపు బిక్షం, చింతచంద్రు, చొంపెల్లి రవి, తొంట మల్లేష్, ఏలుగు సతీష్, యాదగిరి, ముక్క శ్రీనివాస్, కంచర్ల నరసింహారెడ్డి, బొడిగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

మోత్కూర్ ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు సీనియర్ ఫోటో గ్రాఫర్ రవ్వ వేణు దశ దినకర్మ కార్యక్రమంలో మోత్కూర్ ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ వారు పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి మోత్కూర్ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తరపున రూ.11,100 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల ఫోటో గ్రాఫర్ల అధ్యక్షుడు చీమల వీరస్వామి, జిల్లా అసోసియేషన్ సభ్యులు చెపురి అనిల్, గుండు శ్రీను, గొడిశాల రమేష్, జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దిడ్డికాడి రాము, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉషయ్యకు శుభాకాంక్షలు తెలిపిన కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి, జనవరి 10 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర రోడ్డు భవనాల శాఖామాత్యులు నల్లగొండ శాసన సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి ఆయన పార్టీ కొరకు చేసిన కృషిని అభినందించారు. భగవంతుని ఆశీస్సులతో ఉషయ్య నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో మంచి భవిష్యత్తును పొందాలని ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని కోరుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రజలకు తమకు వారధిలా ఉండి పార్టీకి చేస్తున్న సేవలను కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో రాజేందర్, యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

డిండి, జనవరి 10,ప్రభాతవార్త



అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఇందుకుసంబంధించి డిండి పోలీసులు అందిం చిన వివరాల ప్రకారం డిండికి చెందిన తోకల శివనీల(28) తన ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మ హత్యకు పాల్పడింది. దీనిపై మృతురాలి సోదరుడు మేదరి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు జరుపుతున్నట్లు డిండి ఎస్ఐ దేరంగుల సైదులు తెలిపారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ

కట్టంగూర్, జనవరి 10,ప్రభాతవార్త



మండలంలోని అయిటిపాములకు చెందిన ముత్యాల సైదమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పరామర్శించారు. ఈసందర్భంగా సైదమ్మ ఆరోగ్యపరిస్థితిని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకుని మంచి వైద్యం అందించాలని సూచించారు. ఎమ్మెల్యే వీరేశం వెంట జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కొమ్మనబోయిన సైదులుయాదవ్ తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

నార్కట్‌పల్లి, జనవరి 10 ప్రభాతవార్త



అభయహస్తం గ్యారెంటీలకోసం వచ్చిన దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా ఖచ్చితత్వంతో ఆన్లైన్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన సూచించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ డేటా ఎంట్రీ పనులను ఆమె స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి తనిఖీ చేశారు. గ్యారెంటీల వారీగా దరఖాస్తులను వేరు వేరు చేసి కంప్యూటరీకరణ చేస్తున్న విధానాన్ని అధికారులు ఆమెకు వివరించారు. నమోదు ప్రక్రియలో భాగంగా ఎదురవుతున్న సమస్యలను పిరష్కరించి ప్రక్రియను సులభతరం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని , ప్రక్రియ వేగవంతం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. మండలంలో మొత్తం 16899 దరఖాస్తు వచ్చినట్లు మండల తహశిల్దార్ పద్మ వివరించారు. ఆన్‌లైన్ డాటా ఎంట్రీ పూర్తయిన దరఖాస్తులను ట్రంక్ బాక్కుసలలో లేదా బీరువాలలో భద్రపరచాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి , మత్స్యశాఖ ఏడి వెంకయ్య, ఎంపిడిఓ యాదగిరి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెటి బచావో బేటి పడావో

నార్కట్‌పల్లి, జనవరి 10 ప్రభాతవార్త

నెమ్మాని గ్రామపంచాయితీ పరిధిలోని హైస్కూల్ నందు బుధవారం బేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాల మీద అవగాహన కల్పించి విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులకు కూడా ఈ మేరకు సమాచారాన్ని అందించాలని అధికారులు, ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నీరజ, ఉపాధ్యాయులు, సూపర్‌వైజరు అంజమ్మ, సరిత, డిహెచ్ఈడబ్ల్యు కోఆర్డినేటర్ ఝాన్సీ, సునీత, రేణుక, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# తక్షణమే ప్రభుత్వం హిట్అండ్‌రన్ జీఓను రద్దు చేయాలి

**మిర్యాలగూడ, జనవరి 10 ప్రభాతవార్త**

డ్రైవర్లకు ఇబ్బందిగా మారిన హిట్అండ్‌రన్ జీవోను వెంటనే రద్దు చేయాలని రైస్‌మిల్ డిసిఎం డ్రైవర్లు బుధవారం పట్టణంలోని ఈదులగూడెం చౌరస్తా వద్ద రాస్తారోకో చేశారు. ఈ ఆందోళనకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిఐటియూ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పెట్టేందుకు ప్రభుత్వం కొత్త చట్టం తీసుకొచ్చిందని ఆరోపించారు. రోడ్డు ప్రమాదం జరిగితే 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు 10లక్షల జరిమానా విధించే విధంగా చట్టం చేయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వాల అనాలోచిత విధానాల వల్ల డ్రైవర్లు రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే ప్రభుత్వం హిట్అండ్‌రన్ జీఓను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు గంటపాటు రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా నాయకులు డబ్బీకార్ మల్లేష్, తిరుపతి రాంమూర్తి, యూనియన్ అధ్యక్షులు నాగటి జోసెఫ్, అనంతుల రాజేష్, పుట్టల బాబు, జాగటి సైదులు, బాబా, కొరటికల్ రవి, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.



# అందరూ సమన్వయంతో పనిచేసి..ఆర్టీసి ఆదాయాన్ని పెంచాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, జనవరి 10 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోనే ఆర్టీసి డిపోలలో మిర్యాలగూడ డిపో ఆదాయంలో ప్రథమస్థానంలో ఉండాలని, అందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టిఎస్ఆర్టీసి) మిర్యాలగూడ డిపో నిర్వహించిన వనభోజన కార్యక్రమానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళల ఉచిత బస్సు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్న కార్మికులకు, ఆర్టీసి సిబ్బందికి బిఎల్ఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిపో మేనేజర్ బొలెద్దు పాల్, ఆర్టీసి ఉద్యోగులు, కార్మికులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**మిర్యాలగూడ, జనవరి 10 ప్రభాతవార్త**

అఖిలభారత యాదవ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ నిర్వాహకులు జంగా లక్ష్మణ్‌యాదవ్ బుధవారం తెలిపారు. పట్టణంలోని యాదవ సంఘభవన ప్రాంగణంలో మధ్యాహ్నం 3గంటలకు జరిగే ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కో-ఆర్డినేటర్, డాక్టర్ రమాదేవియాదవ్, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మేకల యాదన్నయాదవ్, పట్టణ కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్, బిసి సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సంద్రాల వెంకన్నయాదవ్, ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యయాదవ్, ఆల్ ఇండియా యాదవ మహాసభ లీగల్‌సెల్ తెలంగాణ స్టేట్ సెక్రటరీ బట్టు వెంకట్‌యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్‌లు అతిథులుగా హాజరు కానున్నారని , యాదవ బంధువులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల వెంకన్నయాదవ్, బచ్చనబోయిన మహేష్, బిక్షయాదవ్, బొమ్మనబోయిన శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధాపురం ఉప సర్పంచ్‌పై నెగ్గిన అవిశ్వాసం

**మఠంపల్లి జనవరి 10 ప్రభాతవార్త**



మండలంలోని వర్ధాపురం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్‌పై గ్రామ సర్పంచ్, పలువురు వార్డు సభ్యులు గ్రామాభివృద్ధికి సహకరించడం లేదని ఇటీవల ఆయనపైన ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి లిఖిత పూర్వక అవిశ్వాస తీర్మానాన్ని అందజేశారు. దీనిపై బుధవారం ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి గ్రామంలో మీటింగ్ నిర్వహించారు. 5గురు వార్డు సభ్యులు, గ్రామ సర్పంచ్ మొత్తం 6గురు హాజరై ఉప సర్పంచ్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానానికి చేతులెత్తి ఉపసర్పంచ్‌ను తీసివేయాలని తెలిపారు. ఆర్డీవో వార్డు సభ్యుల అభిప్రాయాలు తీసుకున్నారు. ఎంపివో, తహసిల్దార్ పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి

## శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణం

**మఠంపల్లి జనవరి 10 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు,బదరీ నారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుంగతుర్తి వార్త

# కిరాణ షాపులో చోరీ

**కొండమల్లేపల్లి 10 ప్రభాతవార్త**



పట్టణ కేంద్రంలోని నల్గొండ రోడ్డులో గల పాత ఊరులో రేఖా కిరాణంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. కిరాణం యజమాని వీరమల్ల ఎల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం ఎప్పటిలాగే మంగళవారం రాత్రికి దుకాణానికి తాళం వేసి వెళ్లామని బుధవారం తెల్లవారుజామున షట్టర్ ఓపెన్ చేసి చూసే సరికి వెంటిలేటర్ పగలగొట్టి దుండగులు లోపలికి ప్రవేశించి దుకాణంలోని దేవుడి దగ్గర ఉన్న గల్ల గురిగితో పాటు షాపులో పదివేల విలువ గల కిరాణం సామాను, కౌంటర్‌లో రూ.2000 మొత్తం దాదాపుగా 20 వేల రూపాయల వరకు చోరీకి గురైనట్లు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేశామని పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించినట్లు దుకాణ నిర్వాహకుడు తెలిపారు.

# కలెక్టర్ హరిచందనను మర్యాదపూర్వకంగా కలిసిన మిల్లర్స్ ప్రతినిధులు

**మిర్యాలగూడ, జనవరి 10 ప్రభాతవార్త**



నల్లగొండ జిల్లా నూతన కలెక్టర్‌గా హరిచందన దాసరి బాధ్యతలు స్వీకరించడంతో బుధవారం మిల్లర్స్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి కలెక్టర్‌కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), రేపాల మధుసూదన్, సంతోష్‌రెడ్డి, చిల్లంచర్ల శ్రీనివాస్, వేణులున్నారు.

# భీల్యానాయక్ తండాలో హెల్త్‌క్యాంప్

**మఠంపల్లి జనవరి 10 ప్రభాతవార్త**



మండలంలోని భీల్యానాయక్‌తండాలో మఠంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. జడ్‌పిటిసి బానోతు జగన్‌నాయక్, డాక్టర్ సుధాకర్‌లు తండాలో హెల్త్‌క్యాంప్‌ను ప్రారంభించారు. గ్రామంలో పలువురు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ గ్రామంలోని రోడ్లు, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు చేరకుండా జాగ్రత్తలు వహించాలని, ప్రతి ఒక్కరు డాక్టర్ల సూచనలమేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలునాయక్, జాగృతి లక్ష్మణ్‌నాయక్, భారతి, ఏఎన్ఎం రజియా, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి దేవాలయానికి మైక్‌సెట్ బహుకరణ

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 10 ప్రభాతవార్త



మండలంలోని బూరుగడ్డలో ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి ఆలయానికి రాజమండ్రికి చెందిన లాట్టాల వెంకటఫణి, మారుతి, రాకేష్‌శర్మ, లక్ష్మీలీలాభార్గవి దంపతులు రూ.50వేలు విలువ చేసే హౌజా కంపెనీ మైక్‌సెట్ ఆంప్లిఫైర్‌తోపాటు 10 స్పీకర్లు అలాగే నేరేడుచర్లకు చెందిన బసవ కోటేశ్వరరావు, మూలగుండ్ల వెంకటరెడ్డి, ఫత్తేపురంకు చెందిన అల్లుబెల్లి భాస్కర్‌రెడ్డి, ఎల్లాపురంకు చెందిన దొంతిరెడ్డి నరేందర్‌రెడ్డిలు మరో రూ.12వేలు విలువ చేసే 4 మైక్‌బాక్స్‌లు బుధవారం దేవాలయ ఈవో లక్ష్మణ్‌రావుకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో కోటి దీపోత్సవం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 10 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని వేణుగోపాల శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం హనుమాచాలీసా పారాయణం, కోటిదీపోత్సవం వైభవంగా కన్నులపండువగా జరిపారు. ఆలయంలో ప్రాతఃకాలార్చన, తిరుప్పావై సేవాకాలం నిర్వహించారు. ముందుగా ఆంజనేయస్వామి మండపంలో అర్చకులు అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా 108మంది మహిళలు 21సార్లు హనుమాన్ చాలీసా పారాయణము భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పూలు, పండ్లతో ప్రత్యేక అర్చనలు చేశారు. అలాగే వందలాది మంది మహిళలు అందరు కలిసి కోటి దీపోత్సవం కార్యక్రమం జరిపారు. ఉభయ దేవేరులైన రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామిని పల్లకీలో అలంకరించి దేవాలయం ప్రదక్షణ చేశారు. నాదస్వర కీర్తనలు, భక్తుల జయజయ ధ్వానాలతో దేవాలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో నిండిపోయాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరగిరినాధుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, భాస్కరాచార్యులు, ఈవో కొండారెడ్డి, వంకాయల పద్మ, గరిణె భారతమ్మ, తమ్మన సుజాత, గుండా రమేష్, కామిశెట్టి నందయ్య, పెద్ద సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటును నమోదు చేసుకోవాలి

కొండమల్లేపల్లి 10 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర శాసన మండలిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు కూడా త్వరలో ఖాళీ కానున్నాయని ఈ నేపథ్యంలో ఈ స్థానాల భర్తీకి ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించిందని ఇటీవలే ఓటరు జాబితా షెడ్యూల్‌ను విడుదల చేసిందని ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైందని పట్టభద్రులందరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరోసారి ఓటర్ల నమోదు తప్పనిసరి అని గతంలో గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్నవారు సైతం మరోసారి నూతనంగా దరఖాస్తు చేసుకోవాలని ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న వారికే ఓటు హక్కును కల్పించినట్లు స్పష్టమైన మార్గదర్శకాలను ఎన్నికల సంఘం జారీ చేసిందని ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన పట్టభద్రులు మరోసారి ఓటు నమోదు తప్పనిసరి అని అన్నారు. ఓటు హక్కు నమోదుకు అర్హతలు వయస్సు 18 ఏళ్ల నిండి ఉండాలని నవంబర్ 1-2023 నాటికి గ్రాడ్యుయేట్ పూర్తి చేసి 3 సంవత్సరాలు పూర్తయి ఉండాలని ఏదైనా డిగ్రీ, ఎంబిబిఎస్, బిటెక్, బీఈ వంటి డిగ్రీలు చదివిన వారు అర్హులు అని ఇంటర్ తదుపరి మూడు సంవత్సరాల డిప్లమా చదివిన వారు కూడా గ్రాడ్యుయేట్ ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఓటు హక్కును నమోదుకు కావాల్సిన సర్టిఫికెట్లు ఓటర్ ఐడి కార్డు, ఎపిక్ నెంబర్, ఓటర్ ఐడి కార్డు పోలింగ్ బూత్ నెంబర్, డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ నివాస ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం ఉంటుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన అర్హులైన పట్టభద్రులు ఆన్‌లైన్‌లో తమ ఓటు హక్కును కోరుతూ దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పిస్తుందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు పట్టభద్రులు ఎన్నికల సంఘం అప్లికేషన్లు అడిగిన వివరాలను పూర్తి చేసిన తర్వాత గెజిటెడ్ అధికారితో సంతకం చేయించి మండలాల్లో సంబంధిత అధికారికి లేదా తహసీల్దార్‌లకు దరఖాస్తు ఫారంను అందజేయవచ్చని వారు పేర్కొన్నారు.



## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుకరణ

కొండమల్లేపల్లి 10 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సమగ్ర అవగాహన పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాలలో సమగ్ర అవగాహన పరీక్షలు నిర్వహించారు. క్విజ్ పోటీలను ఆసక్తితో అవధానంతో తిలకించి విని ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పోటీ పరీక్షలలో గుమ్మడవల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి స్పందన, పవన్, నితిన్, శ్రీహర్ష, జస్వంత్, మధు, మహియా, వేణుగోపాల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు అభినందనలు నగదు బహుమానం అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శ్రీపతిరావు, ఏబినైజర్ లక్ష్మయ్య, నాగేంద్రమ్మ, కొర్ర లోక్యానాయక్, సముద్రాల సీనయ్య, జగదీష్, దేవకుమార్, అశోక్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, చంద్రయ్య, నరసింహా, అశోక్‌కుమార్, నరసింహచారి, సరస్వతి, మంజుల, సైదానాయక్, సంపత్‌కుమార్, దయాకర్, సీతారాం, శ్రీనయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త

## పత్తి రైతులను మోసం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

శాలిగౌరారం 10 ప్రభాతవార్త

దళారులతో కుమ్మక్కై పత్తి రైతులను నిండా ముంచుతున్న సిసిఐ అధికారులపై చర్యలు తీసుకోవాలని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యంపల్ల పురుషోత్తంరెడ్డి కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని శాలిగౌరారం మండలంలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న సిసిఐ కేంద్రంలోకి పత్తిని అమ్మేందుకు వచ్చిన రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పత్తి మంచిగా లేదు అనే సాకుతో క్వింటాలుకు 5 నుండి 10 కిలోల తరుగు తీస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరుగు పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలని కోరారు. నల్లగొండ జిల్లాలో అత్యధిక స్థానాల్లో శాసనసభ్యులుగా ఉన్న కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు చొరవ చూపి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

## కబడ్డీ జట్ల ఎంపిక

### రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు పేరు తేవాలి

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 10 ప్రభాతవార్త



సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఈనెల 11నుంచి 14వ తేది వరకు జరిగే 49వ జాతీయ జూనియర్ రాష్ట్రస్థాయి జిల్లా కబడ్డీ పోటీలలో పాల్గొనే జట్లను ఎంపిక చేసినట్లుజిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు బెల్లంకొండ రామచంద్రగౌడ్, కార్యదర్శి నామా నర్సింహారావు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో బుధవారం రాష్ట్ర స్థాయిలో పాల్గొనే బాల బాలికల జట్ల క్రీడాకారులను ఎంపిక చేసి ముందస్తుగా రాష్ట్రస్థాయిలో రాణించాలని కోరారు. బాలుర జట్టుకు కోచ్‌గా వెంకటరెడ్డి, మేనేజర్‌గా మస్తాన్, బాలికల జట్టు కోచ్‌గా కస్తాల సునీల్‌కుమార్, మేనేజర్‌గా జయమ్మ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కబడ్డీ క్రీడాకారుడు దేవరం రవీందర్‌రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యుడు పాల్గొన్నారు.

## ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకాలు

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 10 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ ఆదివరాహ శ్రీలక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా సుప్రభాతసేవ, ఆరాధన, మంజలి ఉత్సవంలో భాగంగా గోదా అమ్మవారి ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకాలు, సేవాకాలం, 24వ పాశురపఠనం నిర్వహించారు. అలాగే ఆరగింపు, మంగళశాసనం, తీర్థప్రసాదాల వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఎంపి లక్ష్మణ్‌రావు, చైర్మన్ గండు సైదులు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, శ్రీనివాసాచార్యులు, ముడుంబై శ్రీకాంతాచార్యులు, వేదాంతం శ్రీచక్రదాచార్యులు, చిమట సోమలింగం, గువ్వల నరేష్, చిమట సోమలింగం, గుమిృత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, రమేష్, మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం కోసం బీసీలు ఐక్యంగా పోరాడాలి

అడ్డగూడూరు ప్రభాతవార్త:
రాజ్యాధికార సాధన కోసం బీసీలు ఐక్యంగా పోరాడాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తరాలు మారుతున్న బీసీల తలరాతలు మాత్రం మారడం లేదన్నారు. అగ్రవర్ణాల నాయకులు రాజకీయాల్లో బీసీలను పావులుగా వాడుకుంటున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లోనైనా బీసీలంతా ఐక్యంగా ఉండి బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప, మండల అధ్యక్షుడు పూజారి సైదులు, నాయకులు బొమ్మగాని లక్ష్మయ్య, గూడెపు పాండు, మంటిపెల్లి సతీష్, గజ్జెల్లి రవి, బండి మల్లయ్య, తుప్పతి రాములు, గుజ్జ



రాజు, బి.రవి, అసర్ల మల్లేష్ స్వామి, నోముల ఉపేందర్, బైరెడ్డి అంజిరెడ్డి, ఎలిజాల అశోక్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి


ఆలేరు, జనవరి 10, ప్రభాతవార్త :



ఆలేరు మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని, అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న మోతె తిరుపతిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వానరసి మల్లయ్య ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమీషనర్ చక్రపాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఆలేరు మున్సిపల్ 3వ వార్డులో ఉన్న మా బుడిగ జంగాల కాలనీ కలదని, దానికి సమీపంలో ఇతరులు వెంచర్ చేసి, అందులోని 10 శాతం స్థలాన్ని అప్పటి గ్రామపంచాయతీకి అప్పగించారని, ఆ స్థలం ప్రభుత్వానికి చెందినదని, ఆ స్థలాన్ని పాఠశాల, గుడి ఉపయోగించుటకు వదిలేశారని, కాలనీకే చెందిన మోతె తిరుపతి, అట్టి స్థలాన్ని ఆక్రమించుకుని, మోతె తిరుపతి భార్య అయిన మోతె వెంకటమ్మ భర్త తిరుపతి పేరున యాదగిరిగుట్టలో రిజిస్ట్రేషన్ చేయించాడని, ఇదేమని ప్రశ్నించిన నన్ను, మా కాలనీ వాసులపై దౌర్జన్యం చేశారని పేర్కొన్నారు. మేము దీనిపై 3వ వార్డు కౌన్సిలర్ బేతి రాములుకు ఫిర్యాదు చేయడంతో అతడిని కూడా బెదిరిస్తున్నాడని, నేను ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా మున్సిపల్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారిని పంపించకుండా చైర్మన్ అడ్డుపడుతున్నాడని, ఇది నా స్వంత స్థలం అని వాదిస్తున్నాడని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పీఆర్‌టీయుటీఎస్ మోత్కూర్ 2024 కాలమానిని ఆవిష్కరణ

మోత్కూర్ ప్రభాతవార్త:
ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ వారి కాలమానిని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ మండల అభివృద్ధి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జాలిగామ రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య, గౌరవాధ్యక్షులు మంద సోమరాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రాంప్రసాద్, గూడూరు రవి, గుమిడెల్లి వెంకన్న, తాడూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

### -తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు, ప్రభాతవార్త :



మండల అభివృద్ధి కొరకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ సమావేశానికి ఎమ్మెల్యే సామెల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేయాలని అన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తవుతున్న నేపథ్యంలో సర్పంచ్‌లు చేసిన పనులకు గాను పెండింగ్ బిల్లును సకాలంలో అందించేందుకు అధికారులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న మిషన్ భగీరథ పనులను, చెక్ డ్యాం పనులను సత్వరమే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో చంద్రమౌళి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ధరఖాస్తులను త్వరిత గతిన పూర్తి చేయాలి

### -ఎంపీడీవో వీరస్వామి, తహసిల్దార్ శాంతిలాల్

మోటకొండూర్, ప్రభాతవార్త, జనవరి10 :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలనలో భాగంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో వచ్చిన ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో ప్రక్రియ వేగవంతంగా చేయాలని ఎంపీడీవో వీరస్వామి, తహసిల్దార్ శాంతిలాల్, డాటా ఎంట్రీ ఆపరేటర్‌లను ఆదేశించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో మొత్తం 8,950 ధరఖాస్తులు రాగా అందులో దాదాపు 6800 ధరఖాస్తులు బుధవారం వరకు ఆన్‌లైన్‌లో నమోదు అయినట్లు తెలిపారు. మిగతా ధరఖాస్తులను త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

## నమిలలో గడపగడపకు రాములోరి అక్షింతల పంపిణీ

రాజాపేట, ప్రభాతవార్త :



రాజాపేట మండలం నమిల గ్రామంలో బుధవారం శ్రీరామ జన్మస్థలం స్వర్ణ అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీ.హెచ్.పీ, బజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, శ్రీరామ భక్తులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు. శ్రీరామ నామస్మరణతో కలశాలతో ఇంటింటికి వెళ్ళి అక్షింతలను అందజేసి అయోధ్య ఫోటోను, చరిత్రను వివరించే కరపత్రాన్ని అందజేశారు. ఈ నెల 22వ తేదీన చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు.

## మూతపడ్డ హాస్టల్‌లను కొనసాగించాలని కలెక్టర్‌కు వినతి

రాజాపేట, ప్రభాతవార్త :



రాజాపేట మండలంలో మూతపడ్డ హాస్టల్‌లను కొనసాగించి పేద విద్యార్థులు చదువు కొనసాగేలా చర్యలు తీసుకోవాలంటూ బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్‌గౌడ్, పారుపల్లి మాజీ సర్పంచ్ బక్కయ్య, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన శాఖ అధ్యక్షుడు ఇంజ నరేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## కరపత్రాలను ఆవిష్కరించిన సర్పంచ్ జెన్నాయికోడె నగేష్

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించే ముగ్గుల పోటీలు, క్రీడా పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆత్మకూరు సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు ప్రతీకంఠం, శంతన్‌రాజు, ఎలిమినేటి మురళీకృష్ణ, యువజన మండల సభ్యులు జెట్ట సురేందర్, తవిటి రాజు, ఎలయందుల మహేష్, తవిటి మచ్చగిరి, ఆరె శ్రీకాంత్, చిత్తర్ల అనిల్, యాస మహేందర్, గుండెగాని కిరణ్, గడ్డం సతీష్, కోల అఖిల్, వంశీ, కార్తీక్, వినోద్, ఉదయ్, మధు, అభినయ్, రేణు, భరత్, మణికంఠ, సాయిలక్ష్మణ్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు

# హత్య స్థలాన్ని పరిశీలించిన ట్రైనీ ఐపిఎస్ రాజేష్ మీనన్

**నేరేడుచర్లటౌన్ జనవరి 10 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం తెలగరామయ్యగూడెంలో ఈనెల 2న సోమగాని లీలమ్మ (80) హత్యకు గురికాగా బుధవారం హత్య స్థలాన్ని ట్రైనీ ఐపిఎస్ రాజేష్ మీనన్ పరిశీలించారు. లీలమ్మకు ఇరువురు కుమారులు, ఒక కుమార్తె ఉండగా అందరికీ వివాహం జరగడంతో ఇంట్లో ఒంటరిగా నివసిస్తుంది. గుర్తు తెలియని వ్యక్తులు ఈ నెల 2న హత్య చేయగా పరిసర ప్రాంతంలో నివసిస్తున్నవారు గుర్తించి సమాచారం ఇవ్వడంతో కుమారుడు సోమగాని సైదులు ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసు లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న విషయం విదితమే. నేడు ట్రైనీ ఐపిఎస్ రాజేష్ మీనన్ సంఘటన స్థలాన్ని పరిశీలించి పలు విషయాలు తెలుసుకొనికేసుకు సంబంధించి దర్యాప్తు కోసం పలు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి, ఎస్ఐ పి.పరమేష్‌లు ఉన్నారు.



## నేడు చర్లగూడెం ప్రాజెక్టును సందర్శించనున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు పివి శ్యాంసుందర్‌రావు

**మర్రిగూడ,10జనవరి,ప్రభాతవార్త:**

బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,నియోజకవర్గం పివి శ్యాంసుందర్‌రావు చర్లగూడెం ప్రాజెక్టు సందర్శించడానికి గురువారం మర్రిగూడ విచ్చేయనున్నట్లు ఈ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా చర్లగూడెంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేస్తున్నారని, బిజెపి కార్యకర్తలు ,శ్రేణులు సకాలంలో విచ్చేయాలని ఆయన కోరారు.

# ఎమ్మెల్యేకు వినతి పత్రం

**చండూరు,10జనవరి,ప్రభాతవార్త:**



మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆశావర్కర్లు మునుగోడు క్యాంపు కార్యాలయంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. 18వేల రూపాయల వేతనం, అర్హులకు ఏఎన్ఎంగా అవకాశం, ఉద్యోగభద్రత,రిటైర్మెంట్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. అదేవిదంగాహెల్త్‌కార్డులు, ప్రమాదబీమా, సాధరణ మరణానికి ఇన్సూరెన్స్ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల,నాగమణి, కట్ట పద్మ,ధనలక్ష్మి,పుష్పమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బైరవుని బండ గ్రామంలో ఘనంగా జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

**శాలిగౌరారం 10 ప్రభాతవార్త**



మండలంలోని బైరవుని బండ గ్రామంలో ఉమామహేశ్వర క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ దండ రేణుక అశోక్‌రెడ్డి, పినికెశి పుల్లారెడ్డిలు హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దండ రేణుక అశోక్‌రెడ్డి మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలో క్రికెట్ పోటీలను జరుపుకోవాలని సూచించారు. మొదటి బహుమతి 30,000 శ్రీలక్ష్మి హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.భవ్యతేజ్‌రెడ్డి, ద్వితీయ బహుమతి 20,000 రూపాయలు పినికెశి పుల్లారెడ్డి, తృతీయ బహుమతి 10,000 భరత్ హాస్పటల్ డయాగ్నోస్టిక్స్ డా.ధరణి దర్‌లు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దండ అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఏమిరెడ్డి నర్సిరెడ్డి, వార్డు మెంబర్లు, క్రికెట్ నిర్వాహకులు, వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు. జట్ల వివరాలను నమోదు చేసుకోవడానికి 9948468707, 9959585734 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

# ఎరువుల రికార్డులను సక్రమంగా నమోదు చేయాలి

**- ఏడిఏ సంధ్యారాణి**

**నేరేడుచర్లటౌన్ జనవరి 10 ప్రభాతవార్త**



ఎరువుల డీలర్లు రికార్డులను సక్రమంగా నమోదు చేయాలని వ్యవసాయ సహాయ సంచాలకులు సంధ్యారాణి సూచించారు. ఆమె బుధవారం నేరేడుచర్లలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ రికార్డులు సక్రమంగా నమోదు చేయకుంటే ఎరువుల సరఫరా జరగదని పేర్కొన్నారు. రికార్డుల ప్రకారమే ప్రభుత్వం ఎరువులు సరఫరా చేస్తుందన్నారు. హుజూర్‌నగర్ డివిజన్‌లో 1.39లక్షల ఎకరాల వరిసాగుకుగాను నాగార్జునసాగర్ ఆయకట్టు నీరు విడుదల కాకపోవడంతో ఈ సంవత్సరం వానాకాలం పంటలో 1.18లక్షల ఎకరాలు వరిసాగు చేశారని, ప్రస్తుత ఎండాకాలం పంటలో సుమారు 80వేల ఎకరాల వరిపంట సాగు చేశారని పేర్కొన్నారు. డివిజన్‌లో ఎరువుల కొరతలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలవ్యవసాయాధికారి జావిద్, డీలర్ పోలా విశ్వనాద ం తదితరులుపాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరు వెళ్లేవారు తగు జాగ్రత్తలు పాటించండి

**నేరేడుచర్లటౌన్ జనవరి 10 ప్రభాతవార్త**




నేరేడుచర్ల మండలంలో సంక్రాంతికి ఊరు వెళ్లేవారు తగు జాగ్ర త్తలు పాటించాలని నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ తెలిపారు. ఆయన బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతికి పట్టణా ల్లోని ప్రజలంతా సొంతూళ్లకు, బంధువుల గృహాలకు వెళు తుంటారు. దీంతో తాళంవేసిన ఇళ్లే లక్ష్యం గా దొంగలు చోరీలకు పాల్ప డుతుంటారు. ఇతర గ్రామాలకు వెళ్లేవారు విలువైన వస్తువులను, డబు ్బలను ఇంట్లో ఉంచకుండా లాకర్లలో భద్రపరచాలని కోరారు. ముఖ్యంగా సోషల్ మీడియాలోఊరు వెళుతున్నట్లు పోస్ట్ చేయవద్దని, ఊరు వెళ్లే ముందు పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వడం మంచిదని తెలిపారు.

## ఇంటింటికి అయోధ్య రామాలయ అక్షింతలు

**చండూరు,10జనవరి,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలోని రెండో వార్డులో అయోధ్య రామాలయం నుండి వచ్చిన అక్షింతలను బుధవారం ప్రజలందరికీ ఇంటింటి తిరిగి అందజేశారు మహిళలు తమ ఇంటికి వచ్చిన అక్షంతలను నివాళి ఇచ్చి అందుకున్నారు. రైతు సహకాల డైరెక్టర్ బోడ ఆంజనేయులు, మసన గణేష్, మసన మల్లిఖార్జున్,మహిళలు , పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీసేవలు

**మేళ్లచెరువు జనవరి 10 ప్రభాతవార్త**



స్థానిక శ్రీగోదాభూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాస ఉత్సవ కార్య క్రమాల్లో భాగంగా పల్లకీసేవలు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, 27వభాగం తిరుప్పావైపాశురపనములు, ప్రవచనమలు, సప్తహారతులు, దైవనామస్మరణ, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహ నకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలి

**- కర్నాటి లక్ష్మినరసింహారెడ్డి**



**మేళ్లచెరువు జనవరి 10 ప్రభాతవార్త**

స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘభవనంలో బుధవారం శరత్ మాక్సి ్జన్ కంటి వైద్యశాల వైద్యుల బృందంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరం ప్రారంభసభలో మండల విశ్రాంత ఉదో ్యగులసంఘ అధ్యక్షులు కర్నాటి లక్ష్మినరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా ఉచిత వైద్యశిబిరాలు, ఉచితపరీక్షలు, ఉచితమందులను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలోడాక్టర్ శరత్‌బాబు, శ్రీనివాసరావు, వైద్యబృందం, ప్రజా ప్రతిని ధులు, విశ్రాంత ఉద్యోగులు, ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

త్రిపురారం,10జనవరి,ప్రభాతవార్త:

మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామంలో బుధవారం పేకాట శిభిరంపై దాడి చేసి 10మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ కైకూరి వీరశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి గూడెంకు చెందిన పదిమంది యువకులు స్థానిక డంపింగ్ యార్డులో పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకున్న తాను సిబ్బందితో ఆకస్మికండా దాడి చేసి వారి వద్దనుండి 3050రూపాయల నగదుతోపాటు 6సెల్‌ఫోన్స్,9 మోటార్ సైకిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలతో పాటు నిషేధిత పొగాకు ఉత్పత్తులలను విక్రయించినా, వినియోగించినా నేరమని, జూదం,మట్కా తదితర వాటికి పాల్పడినట్లైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పలు గ్రామాలలో ఈ మధ్య



దొంగదనాలు జరుగుతున్నాయని, అపరిచిత, అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఆయన వెంట ఏఎస్ఐ సత్తురామయ్య, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గ స్థాయి క్రీడలు ప్రారంభం

త్రిపురారం,10జనవరి,ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగ సందర్భంగా త్రిపురారం బ్యాడ్మింటెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10నుండి 12 వరకు నిర్వహించే నియోజకవర్గ స్థాయి షెటిల్ టోర్నమెంటును ఎస్ఐ కైకూరి వీర శేఖర్ స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యంతో పాటు స్నేహబంధాలను పెంపొందిస్తాయని, ఆటలు క్రీడా స్ఫూర్తితో నిర్వహించాలని, ఇలాంటి క్రీడలను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు షేక్ ఖాసీం, కార్యదర్శి జార్జి రవి, సర్పంచ్ రమేష్‌రెడ్డి, పాక్స్ మాజి చైర్మన్ అనుముల నర్సిరెడ్డి, దాతలు రూప్‌రావు, పుల్లారావు ,తదితరులు ఉన్నారు.

# మహిళా మోర్చా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

రాజాపేట, ప్రభాతవార్త :

సంక్రాంతి సంబురాలలో భాగంగా బిజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో యాదాద్రి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పీ.వీ.శ్యాంసుందర్‌రావు ఫౌండేషన్ సౌజన్యంతో రాజాపేట మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేయడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనపరిచిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని తెలిపారు. బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికి నరేంద్రమోడీ చిత్రపటంతో కూడిన గోడ గడియారాలు అందజేయడం జరిగింది. ఈ ముగ్గుల పోటీల్లో జాతీయతాభావం కనబరిచిన కేంద్ర ప్రభుత్వ పథకాలు కళ్ళకు కట్టినట్లుగా ముగ్గుల రూపంలో వేసిన వారిని ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా అధ్యక్షుడు పీ.వీ.శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి మల్లేశం, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, పోతశెట్టి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఉట్కూరి అశోక్‌గౌడ్, స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మండల పార్టీ అద్యక్షుడు కాయితి బాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గవల సిద్దేశ్వర్, గాండ్ల నర్సింగరావు, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కస్తూరి మాధురి, బూర్గు రాణి, నలిని, చిగుళ్ళ బీరప్ప, కోయ మధు, శంకర్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

### -మహిళా సంక్షేమం కోరేది ప్రధాని మోదీ మాత్రమే

కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వం మహిళా సాధికారత సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ అండగా నిలుస్తున్నారని యాదాద్రిభువనగిరి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు పీ.వీ.శ్యాంసుందర్‌రావు అన్నారు. బుధవారం



రాజాపేటలో పీ.వీ.ఫౌండేషన్ సహకారంతో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల పరిశీలన సందర్భంగా ఆయన మాట్లాడారు. పాల్గొన్న వారందరికి అభినందనలు తెలుపుతూ ప్రత్యేక బహుమతులు అందజేశారు. మహిళా అభ్యున్నతికి మోడీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు వివరించారు. ప్రతి ఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్యాలను నెరవేర్చుకోవాలని అన్నారు. జనాభాలో సగం ఉన్న మహిళలకు అవసరాలను గుర్తించి వెంటనే స్పందించి పరిష్కరిస్తున్న మోడీ ప్రభుత్వంపై మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ప్రథమ బహుమతి పారుపల్లి గ్రామానికి చెందిన కాలే రేఖ, ద్వితీయ బహుమతి చల్లూరు గ్రామానికి చెందిన ఇంజ గోపిక, తృతీయ బహుమతి రాజాపేటకు చెందిన సకినాల స్వాతి, కన్సోలేషన్ బహుమతులు రేణిగుంటకు చెందిన బూరుగు కవిత, జెల్ల రాజేశ్వరిలుగా ప్రకటించారు. వారికి ప్రత్యేకంగా బహుమతులు ఇవ్వనున్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్


తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో వాటర్‌మెన్‌గా పనిచేస్తున్న పోతరాజు సతీమణి పోతరాజు లక్ష్మమ్మ బుధవారం మరణించడంతో వారి కుటుంబాన్ని గ్రామసర్పంచ్ వెన్నకూచి రామ్మోహన్‌శర్మ పరామర్శించి రూ.5వేలు, గ్రామ ఉపసర్పంచ్ గొప్ప సిద్దారెడ్డి రూ.3వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎల్‌వోసీ చెక్ అందించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, ప్రభాతవార్త :



అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న మండలంలోని ఆర్రూర్ గ్రామానికి చెందిన బుర్ర రమేష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2.5లక్షల విలువ గల చెక్కును బుధవారం భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బాధితుని కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, ఆర్రూర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి గౌటె ఫౌండేషన్ సాయం

రాజాపేట, ప్రభాతవార్త :



రాజాపేటలోని సీత రుక్కమ్మ కుటుంబానికి బుధవారం గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గౌటే పద్మ లక్ష్మణ్, రేగుశ్రీశైలం, రామ్‌గొల్ల శ్రీను, పెద్దోళ్ల ప్రభాకర్, పొట్టబత్తిని వెంకటేష్, వరిమడ్ల కనకయ్య, భరత్, బాబు, అరుణ్, పొట్టబద్దుని భద్రయ్య, గుర్రం బాబు, నరహరి, చించు నారాయణ, ఆడెపు శేఖర్, సకినాల ఉపేందర్, చిరంజీవులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలైె బయలుదేరిన అయ్యప్పస్వాములు

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



భూధాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోన బుధవారం శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో గురుస్వామి తండ వెంకటేష్ ఆధ్వర్యంలో 16 మంది అయ్యప్పస్వాములు ఇరుముడి కట్టుకున్నారు. ఈ సందర్భంగా గణపతి హోమం, స్వామి వారికి అభిషేక కార్యక్రమాలను నిర్వహించి భజనలు చేసి ఇరుముళ్ళు కట్టుకుని శబరిమల యాత్రకు బయలుదేరారు. శబరిమల యాత్రకు బయలుదేరుతున్న వారిలో గురుస్వాములు రేపాక జగన్, దొంత సుదర్శన్, తండ నాగేష్, తండ రమేష్, శెట్టి శ్రీనివాస్, కుసుమ నరసింహా, గంట స్వాములు, చేరాల లింగస్వామి, శెట్టి మనీష్, కత్తి స్వాములు, కన్నె స్వాములు, శబరిమలై బయలుదేరారు.

# కొండాపూర్‌లో గడపగడపకు అయోధ్య శ్రీరాముని అక్షింతలు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో బుధవారం అయోధ్య శ్రీరామచంద్రుని అక్షింతలను గ్రామస్తులు రాభజనతో గడపగడపకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గోధుమకుంట పోశయ్య, తొలి చుక్క కుమారస్వామి, సింగం వెంకటేశం, మద్దూరి స్వామి, జిల్లా శ్రీనివాస్, గోనే జహంగీర్, కొండ్ర ముత్యాలు, ఒర్సు భిక్షపతి, గోనే కృష్ణ, వల్లపు మహేందర్, తూటి లచ్చయ్య, కొండ శ్రీశైలం, రెబ్బ సత్తయ్య, గోధుమ కుంట రాములు, గోధుమ కుంట నర్సింలు, గోనే దుర్వాసులు, తోటి స్వామి, గ్రామంలోని మహిళలు, అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పండగ పూట కార్మికులను పస్తులుంచద్దు

**- టెక్స్‌టైల్ పార్క్‌లో యాజమానులు బంద్ పెట్టిన యూనిట్లను వెంటనే ప్రారంభించి, కార్మికులకు ఉపాధి కల్పించాలి**

**సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

టెక్స్‌టైల్ పార్క్‌లో యాజమానులు బంద్ పెట్టిన పరిశ్రమలను వెంటనే ప్రారంభించి, కార్మికులకు ఉపాధి కల్పించాలని పలు డిమాండ్లతో సిఐటియు ఆధ్వర్యంలో టెక్స్‌టైల్ పార్క్‌లో పని చేస్తున్న కార్మికులు పవర్లూమ్, అనుబంధ రంగాల కార్మికులు పార్క్ గేట్ ముందు బుధవారం ధర్నా చేపట్టారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ ఈ ధర్నాకు హాజరై మాట్లాడారు. కార్మికులకు శాశ్వత ఉపాధి కొరకు ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ పార్క్‌లో ప్రస్తుతం యాజమానులు పరిశ్రమలను బంద్ పెట్టడం వలన టెక్స్‌టైల్ పార్క్‌పై ఆధారపడి పని చేస్తున్న పవర్లూమ్, అనుబంధ రంగాల కార్మికులందరూ పని లేక వేతనాలు రాక పండగ పూట పస్తులుండే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే టెక్స్‌టైల్ పార్క్‌లో యాజమానులు బంద్ పెట్టిన పరిశ్రమలను వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకొని కార్మికులకు ఉపాధి కల్పించాలని, పవర్లూమ్, అనుబంధ రంగాల కార్మికులకు బంద్ కాలం వేతనాలను ఇప్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై టెక్స్‌టైల్ పార్క్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో తొందర్లోనే ప్రభుత్వ అధికారుల దగ్గరకు వెళ్లి కలుస్తామని అన్నారు. ధర్నాలో టెక్స్‌టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్, అక్కల శ్రీనివాస్, ఆడేపు శుభశేఖర్, కనకయ్య, రాజేంద్ర ప్రసాద్, రమేష్, నరేష్, రాజు, నాగయ్య, మహేందర్, వార్పిన్ యూనియన్ నాయకులు నరేందర్, దయానంద్, బాబు, వైపని యూనియన్ నాయకులు మోహన్, శేఖర్, ముకుంద జాఫర్స్ యూనియన్ నాయకులు రమేష్, నరేష్, అనుబంధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటిసి కోడి అంతయ్య ఉదారత

**- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాబు కుటుంబానికి 50**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కోడి బాబు గత పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి కోడి అంతయ్య పరామర్శించి, 50 కేజీల బియ్యాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా అంతయ్య మాట్లాడుతూ కుల వృత్తి అయిన చేపలను అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న బాబు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి భార్య, చిన్న పిల్లలు ఒక్కసారిగా రోడ్డుపైన పడ్డారని, ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అధైర్యపడవద్దని, కుటుంబానికి అండగా ఉండి సహాయం అందేలా చొరవ తీసుకుంటామని బాబు కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అనంతరం సాయం అందించిన అంతయ్యకు బాబు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కుంటయ్య, స్థానిక నాయకులు నాంపల్లి, కురుమ రాజయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు తెలుగు రాష్ట్రాలల కథల పోటీల్లో జడ్పిహెచ్ఎస్ ఆవునూర్ విద్యార్థినీ కథ ఎంపిక

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మాచిరాజు బాల సాహిత్య పీఠం హైదరాబాద్ వారు రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు నిర్వహించిన కథల పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థినీ బుష్రా రాసిన కథ సహాయం చేసే రైతు ఎంపికయ్యింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్, సర్పంచ్ బద్ది కల్యాణి భాను చందర్ రెడ్డి, జడ్పిటిసి గుండం నర్సయ్య, ఎంపిటిసి సొల్ల లలిత, ఎస్ఎంసి చైర్మన్ బుజ్జకింద వెంకటేశం గౌడ్, పాఠశాల శ్రేయోభిలాషి సొల్ల క్రాంతి, ఉపాధ్యాయులు శారద, పరుశరాం, గణేష్, విశ్వనాథ్, సువర్ణ, కవిత, మనోహర్, ప్రభాకర్, ఉమ, సురేష్, సిబ్బంది అనురాధ, శేఖర్, శంకర్‌లు అభినందించారు. సర్పంచ్ బద్ది కల్యాణి భానుచందర్ రెడ్డి 1000 రూపాయల నగదు పారితోషికాన్ని అందజేయగా, ప్రధానోపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

చందుర్తి, ప్రభాతవార్త.



పిఆర్‌టియు 2024 క్యాలెండర్‌ను చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వ పాఠశాలలో సనుగుల స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రేగొండ సత్యనారాయణ, పిఆర్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ల కిషన్‌లు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, ఉపాధ్యాయుల అపరిష్కృతంగా ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే పరిష్కార మార్గం చూపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస చారి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మారం హన్మండ్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవర్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షులు కైరి లింగయ్య, మండల ఉపాధ్యక్షులు గుండెల్లి ప్రకాష్, ఉపాధ్యాయులు బూరుగు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సదానందం, ద్యావ మల్లారెడ్డి, పాము వెంకట్, గుమ్మడి కవి, మర్రిపల్లి సౌజన్య, కంకణాల కవిత, జక్కన్న మమత, మిడతపల్లి సుజాత, వంగ శ్రీలత, గుర్రం ఉమ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం ఎన్నికల్లో ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా మునిగేల అంజయ్య, ఉపాధ్యక్షుడిగా దాసరి గణేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మునిగల అంజయ్య మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం బలోపేతానికి, అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అధ్యక్షునిగా ఎన్నుకున్న కుల సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కుల సంఘ సభ్యులు కొత్తగా ఎన్నికైన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒడ్డే ఓబన్న జయంతి ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 11న గురువారం ఉదయం 10గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ఒడ్డే ఓబన్న జయంతి ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జె.రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ ఓబిసి సంఘం నాయకులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఒడ్డె ఓబన్న జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బోర్డులు లేక తిప్పలు

**- సెంట్రల్ లైటింగ్‌కు కలగని మోక్షం**

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త.



సిరిసిల్ల పట్టణంలోని రెండవ బైపాస్ రగుడు నుంచి వెంకటాపూర్ వరకు 11 కిలోమీటర్ల రోడ్డు పూర్తయి వాహనాలు నడుస్తున్నాయి. చంద్రంపేట్ నుంచి కోనరావుపేట రహదారి ముష్టిపల్లి వద్ద జంక్షన్ అవుతుంది. ఈ జంక్షన్‌లో ప్రయాణికులకు సూచిక బోర్డులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేములవాడ టెంపుల్ దర్శనానికి వచ్చిన వారు కామారెడ్డి మీదుగా హైదరాబాద్ వెళ్లాలని అనుకుంటే ఈ రోడ్డుపైనే ప్రయాణిస్తున్నారు. చంద్రంపేట, ముష్టిపల్లి కూడలి వద్ద డైవర్షన్ బోర్డు లేకపోవడంతో వారు కోనరావుపేట సైడ్ వెళ్తున్నారు. అక్కడికి వెళ్లిన తరువాత బాటసారులను ఈ రోడ్డు ఎక్కడికి వెళ్తుందని తెలుసుకొని అవాక్కయి తిరిగి వస్తున్నారు. ఈ జంక్షన్ వద్ద ఏ రోడ్డు ఎటువైపు వెళ్తుందని స్పష్టంగా బోర్డులు పెట్టాల్సి ఉండగా, ఇప్పటి వరకు ఎలాంటి బోర్డులు ఏర్పాటు చేయలేదు. అలాగే సెంట్రల్ లైటింగ్ స్తంభాలు ఏర్పాటు చేశారు కానీ వాటికి కనెక్షన్ ఇవ్వకపోవడంతో లైట్లు వెలగక రాత్రి పూట ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి పూట కొత్తగా వస్తున్న ప్రయాణికులు తికమక పడుతూ కోనరావుపేట రోడ్డుపై వెళ్తున్నారు. సంవత్సరాలు గడుస్తున్న ఈ కూడలి 150 ఫీట్ల వెడల్పుతో అభివృద్ధి చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు భూ సేకరణ జరపడం లేదు. మున్సిపల్, ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయింది. హెచ్చరిక బోర్డులతోపాటు సెంట్రల్ లైటింగ్ జంక్షన్‌ను తొందరగా డెవలప్‌మెంట్ చేయాలని వాహనదారులుకోరుతున్నారు.

## డిప్యూటీ సిఎంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



హైదరాబాద్ సచివాలయంలో బుధవారం డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి, శాలువా కప్పి మంత్రిగా నియమితులైన సందర్భంగా మల్లుబట్టి విక్రమార్కకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండ సతీష్, సంకే రామ్మూర్తి, ఎండి. అతీఖ్, దిగుట్ల సంతోష్ తదితరులున్నారు.

# జాన్‌పహాడ్ దర్గా వద్ద కాంట్రాక్టర్ల దోపిడీని అరికట్టాలి



**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 10 ప్రభాతవార్త :** పాలకవీడు మండలంలోని జాన్‌పహాడ్ దర్గాలో కాంట్రాక్టర్ల అక్రమ వసూళ్ల దోపిడిని అరికట్టాలని హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి బహుజన్ సమాజ్‌పార్టీ (బిఎస్‌పి) నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచి లక్షలాదిమంది భక్తులు దర్శించుకునే జాన్‌పహాడ్ దర్గాలో కాంట్రాక్టర్లు ఇష్టం వచ్చినరీతిగా డబ్బులు వసూలు చేస్తూ దోపిడి చేస్తూ భక్తులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ దర్గాను దర్శించుకునేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో లక్షలమంది భక్తులు ప్రతి సంవత్సరం వస్తుంటారని కాంట్రాక్టర్ల దోపిడీవల్ల భక్తులు ఆర్థిక దోపిడితో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దర్గావద్ద మొక్కులు మొక్కుకున్న భక్తులు కందూరుకు చేసేందుకు వచ్చిన సందర్భంలో భక్తులకు పూజలకోసం రకరకాల రసీదులిచ్చి ముక్కుపిండి మరీ దర్గా కాంట్రాక్టర్లు దండిగా అక్రమ ంగా అధిక డబ్బులు వసూలు చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు. వక్ఫ్‌బోర్డు నిబంధనలకు విరుద్ధంగా, ధనార్జనే ధ్యేయంగా భక్తుల వసతుల కల్పన పట్టించుకోకుండా గాలికొదిలేసి దర్గాలో ప్రతి పూజకు ఒకరేటు పేరిట దోచుకుంటూ జాన్‌పహాడ్ కాంట్రాక్టర్లు లక్షలు ఆర్జిస్తున్నారని తెలిపారు. ప్రతి ఏటా జరిగే జాన్‌పహాడ్ షహీద్ ఉర్సు ఉత్సవాలకు లక్షల్లో భక్తులు, కోట్లలో ఆదాయం వస్తున్నప్పటికీ కనీస వసతుల కల్పనలో వక్ఫ్‌బోర్డు అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ దర్గా పరిసరప్రాంతాల్లో అపరిశుభ్రమైన వాతావరణంలో భక్తులు పడుతున్న అవస్థలు అంతా ఇంతా కావన్నారు. జాన్‌పహాడ్ సైదులు బాబా సన్నిధిలో శుభకార్యాలు చేసుకోవాలంటే పేద, మద్యతరగతి కుటుంబాలు భయపడిపోతున్నారని దీనిని అరికట్టాలని డిమాండ్ చేశారు. అలాగే దర్గా చుట్టుపక్కల్లోనే నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మద్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా జరుగుతుందని దీనిని వెంటనే అరి కట్టి భక్తులకు అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. వక్ఫ్‌బోర్డు, ఎక్సైజ్ ఉన్నతాధికారులు ఈ విషయంలో విచారణలు జరిపి చర్యలు తీసుకొని భక్తులను కాపాడాల న్నారు. ఈ కార్యక్రమంలో కొండమీది నర్సింహారావు, వట్టెపంగు సతీష్, కస్తాల సాయి, కత్తి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ మున్సిపల్ ఇంచార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అబ్బగోని రమేష్‌గౌడ్

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో నల్లగొండను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా



**నల్లగొండ అర్బన్, జనవరి 10, ప్రభాతవార్త :** నల్లగొండ మున్సిపల్ ఇంచార్జి చైర్మన్‌గా అబ్బగోని రమేష్‌గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి చెందిన నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిపై కాంగ్రెస్ పార్టీ పెట్టిన అవిశ్వాసం నెగ్గిన విషయం విధితమే. దీంతో నూతన చైర్మన్ ఎన్నిక అయ్యేంతవరకు నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఉన్న అబ్బగోని రమేష్‌గౌడ్‌కు ఇంచార్జి చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. దీంతో బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో వేద పండితుల ఆశీస్సులతో అతిధులు సమక్షంలో చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రరోడ్డు, భవనాలు శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో నల్లగొండ మున్సిపాలిటీని అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.గత 20 సంవత్సరాలుగా రాజకీయాలలో ప్రజలు మద్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని అన్నారు. తనకు అప్పగించిన మున్సిపల్ చైర్మన్ పదవి కౌన్సిలర్లు అందరి సహకారంతో సమర్ధవంతంగా బాద్యతగా నిర్వహిస్తానని



తెలిపారు. నల్లగొండ మున్సిపల్ ఇంచార్జి చైర్మన్‌గా తనను నియమించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటిసిలు వంగూరి లక్ష్మయ్య, పాశం రాంరెడ్డి, పలువురు కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అబ్బగోని రమేష్‌గౌడ్ ను మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి,నల్లగొండ తిప్పర్తి జెడ్పీటిసి పాశం రాంరెడ్డి, వంగూరి లక్ష్మయ్య, అన్ని పార్టీలకు చెందని కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు, బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్‌రెడ్డి, ప్రదీప్ నాయక్, సమద్, ఇబ్రహీం, బండారు ప్రసాద్,జూలకంటి శ్రీనివాస్, పిల్లి రామరాజు యాదవ్, అభిమన్యు శ్రీనివాస్, బోగరి ఆనంద్, బషీర్ చిన్నాల జానయ్య, ఖయ్యూం బేగ్, వెంకన్న, ఇంతియాజ్, పూజిత, శ్రీను, పున్న గణేష్, భాస్కర్, సమీ, ఆలకుంట్ల మోహన్, యామ దయాకర్‌తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేకలభద్రాద్రి, కత్తుల కోటి, చింతపల్లి గోపాల్, మామిడి కార్తీక్, పాదం అనిల్ తదితరులు పాల్గొని చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# సాగర్ చేరుకున్న జమ్ము కాశ్మీర్ హైకోర్టు చీఫ్ జస్టిస్



**నాగార్జునసాగర్, జనవరి 10, ప్రభాతవార్త:** అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్‌కు జమ్ము కాశ్మీర్ చీఫ్ జస్టిస్ తసి రబస్తాన్ సతీ సమేతంగా బుధవారం సాయంత్రం చేరుకున్నారు. సాగర్ సంద్శనలో భాగంగా సాగర్ లోని విజయ విహార్ అతిధి గృహానికి చేరుకున్న న్యాయమూర్తి దంప తులకు ప్రోటోకాలన ఆఫీసర్, డిప్యూటీ తహశీల్దార్ శరత్‌చంద్ర, విజయ్ విహార్ మేనేజర్ ఎ.స్వామి, నిడమనూరుకోర్టు సిబ్బంది కాలిక్ ఘనంగా స్వాగతం పలికారు. నాగార్జునసాగర్ చేరుకున్న న్యాయమూర్తి దంపతులు గురువారం నాడు నాగార్జునసాగర్ డ్యామ్ నాగులకొండ ఐలాండ్ మ్యూజియాన్ని బుద్ధవనాన్ని సందర్శించనున్నారు. వీరితోపాటు సాగర్ ఎస్ఐ సంపత్ గౌడ్, టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# నూతన కలెక్టర్‌ను కలిసిన సిపిఐ నాయకులు



**నల్లగొండ అర్బన్, జనవరి 10, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దాసరి హరిచందనను బుధవారం సిపిఐ నాయకులు పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం,సీనియర్ నాయ కులు మల్లెపల్లి ఆదిరెడ్డి, నాయకులు ఎల్‌శ్రావణ్ కుమార్ ఉన్నారు.

# అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**రాజాపేట, ప్రభాతవార్త :** రాజాపేట మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో కొనసాగుతున్న ప్రజాపాలన ధరఖాస్తుల కంప్యూటరీకరణను మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీవో దినకర్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం 13,536 ధరఖాస్తులు వచ్చినట్లు, ఇప్పటి వరకు 7000 వరకు ధరఖాస్తులను కంప్యూటరీకరణ చేసినట్లు తెలిపారు. నిర్వహణ పట్ల, పనితీరు పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసి ఎంపీవో దినకర్‌ను అభినందంచారు. జిల్లా అధికారుల ఆదేశాలు బేఖాతర్ చేస్తూ కంప్యూటరీకరణకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 17వ తేదీలోగా పూర్తి ధరఖాస్తులు ఆన్‌లైన్ చేయాలని ఆయన తెలిపారు.

# ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో నారాయణరెడ్డి



**మోత్కూర్ ప్రభాతవార్త:** భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి కె.నారాయణరెడ్డి బుధవారం ఉదయం ప్రాథమిక పాఠశాల రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల పరిసరాలను, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను చదివించారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల వర్క్ బుక్స్ పరిశీలించి వర్క్ బుక్‌లు ఎప్పటికప్పుడు కరెక్షన్స్ చేయాలని ఆదేశించారు. తరువాత భవిత కేంద్రాన్ని సందర్శించి భవిత విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం మండల వనరుల కేంద్రాన్ని సందర్శించి మండలంలోని విద్యార్థుల నమోదు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏపూరి శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అరుణ, సౌజన్య, లలిత, ఎంఆర్‌సీ సిబ్బంది ఉమారాణి, మోహనాచారి, యాదగిరి, షాజహాన్ పాల్గొన్నారు.

